

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

చిత్తూరు
తిరుపతి

ఆదివారం 12 అక్టోబర్ 2025

పేజీలు 13


## ఆధ్వాన్నంగా.. ప్రధాన రహదారి..




- అడుగడుగున గుంతలు, స్పీడు బ్రేకర్లు
- ఎమ్మెల్యే మేడం..
కమిషనర్ సారు..
మా ఊరి రహదారిని
జర.. బాగు చేయండి..



గుంతలు పడి ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని సూళ్లూరు నాగరాజుపురం ప్రధాన రహదారి అధ్వానంగా మారింది ఈ రహదారిపై అడుగడుగునా గుంతలు, స్పీడ్ బ్రేకర్లు ఉండడంతో వృద్ధులు, విద్యార్థులు, చిన్న పిల్లలు, మహిళలు, వాహనదారులు ఇబ్బం దులు పడుతున్నారు. వాహనదారులు ఈ ప్రాంతానికి రావాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు. నాగరాజు పురం ప్రాంతంలో బిఎస్ఎన్ఎల్ ఆఫీస్, అన్విత హాస్పిటల్, జోసఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఉన్నాయి ఇక్కడ బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ కి రావాలన్నా, హాస్పిటల్ కి రావాలన్నా, స్కూలుకు విద్యార్థులు రావాలన్నా ద్విచక్ర వాహనంలో గాని ఆటోలో కానీ వచ్చేందుకు ఇబ్బందులు గురవుతున్నారు కారణం అడుగడుగునా గుంతలు, స్పీడు బ్రేకర్లు . ఇటీవల నాగరాజు పురం ప్రాంతానికి చెందిన ఓ మహిళ నెల్లూరులో అనారోగ్య కారణంగా హాస్పిటల్లో చూపించుకుని తన ఇంటికి వెళుతున్న సమయంలో సచివాలయం సమీపంలో గుంతలో పడిపోవడంతో చేయి విరిగిపోయిన ఘటన అందరిని కలచివేసింది. ఈ ప్రధాన రహదారికి పలుమార్లు మున్సిపల్ సమావేశంలో ఆ ప్రాంత కౌన్సిలర్ మరమ్మత్తులు చేయాలని మున్సిపల్ అధికారులు కోరారు కానీ కౌన్సిలర్

మిగతా 2లో..



8లో

ఇద్దరు అంతర్ రాష్ట్ర ఎర్రచందనం

## స్మగ్లర్ల అరెస్ట్

రూ. 8 కోట్ల విలువ గల 10 టన్నుల ఎర్రచందనం స్వాధీనం



4లో

## గుండె మార్పిడి విజయవంతం..

- 14 ఏళ్ల బాలుడికి 28 ఏళ్ల యువకుడి గుండె అమరిక
- 4:30 గంటల పాటు కొనసాగిన ఆపరేషన్



5లో..

అంబేద్కర్ విగ్రహాల

## జోలికి వస్తే ఖబడ్దార్



హోంమంత్రి అనిత

వైభవంగా అమ్మవారి

## ప్రాకారోత్సవం

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో శనివారం అమ్మ వారి ప్రాకారోత్సవం వైభవంగా నిర్వహించారు. అలంకార మండపంలో అమ్మవారిని సుందరంగా అలంకరించారు. అమ్మవారిని వేద పండితుల వేదమంత్రాలు, మంగళకర వాద్యాల నడుమ ఆలయంలో ఊరేగించారు.





5లో

పేదలకు కార్పొరేట్ వైద్య నిపుణులతో

## ఉచిత వైద్య సేవలు

చిత్తూరు పి వి కే ఎన్ కళాశాల ప్రాంగణంలో మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన చిత్తూరు ఎం పి. దగ్గుమళ్ల ప్రసాదరావు

ప్రతి 3 లేదా 6 నెలలకు ఒక సారి వైద్య శిబిరం ఏర్పాటుకు జిల్లా యంత్రాంగం కృషి.. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

# అధ్వానంగా సూళ్లూరు నాగరాజుపురం ప్రధాన రహదారి

మొదటిపేజీ తరువాయి



మాటలను పరిగణలోకి తీసుకొని అజెండాలో పొందుపరిచి టెండర్లు పిలిచినప్పటికీ రోడ్డు వేయ డానికి ఏ ఒక్క టెండరు రాకపోవడంతో ఆ రోడ్డు మరమ్మతులు అలాగనే నిలిచిపోయాయి. ఇటీవల జరిగిన మున్సిపల్ సమావేశంలో కూడా ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ ఈదురు చెంగమ్మ ఈ రోడ్డుపై మున్సిపల్ కమిషనర్ ను రోడ్డు బాగు చేయాలని కోరుతూ ఈ రోడ్డు మీద అనేక ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని వాటి వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మున్సిపల్ చైర్మన్ ,కమిషనర్ దృష్టికి తీసుకొని వెళ్ళింది. స్పందించిన మున్సిపల్ చైర్మన్, కమిషనర్ నాగరాజు పురం ప్రధాన రహదారి విషయం ఎమ్మెల్యే తో మాట్లాడి టెండర్లు పిలిచి రోడ్డును వేయిస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం. అయితే ఎమ్మెల్యే మేడం దయ చూపి ఈ నాగరాజు పురం ప్రధాన రహదారి బాగు చేయాలని ఆ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్నారు మరి ఎమ్మెల్యే మేడం, మున్సిపల్ కమిషనర్ సారు నాగరాజు పురం ప్రధాన రహదారిపై దృష్టి సారించి ఆ ప్రాంత ప్రజలపై దయ చూపిస్తారో లేదో వేచి చూడాలి.

**సిమెంట్ రోడ్లు వేశారు డ్రైనేజీ కాలువ నిర్మించడం మానేశారు**

సూళ్లూరు నాగరాజు పురం ప్రాంతంలో కొన్ని వీధులలో గత ప్రభుత్వంలో సిమెంట్ రోడ్లు వేశారు కానీ డ్రైనేజీ కాలువలు వేయడం మానేశారు దీంతో ఇళ్లల్లో నుండి వచ్చే మురికి నీరు రోడ్డు మీదనే చేరిపోతుండటంతో ఆ వీధిన నడిచేందుకు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. కొంతమంది రోడ్డుమీద మురికి నీళ్లు వదలడం ఇష్టం లేక కాస్తో కూస్తో డబ్బులు వెచ్చించి పైపులైన్లతో మురికి నీటిని ప్రధాన రహదారి వద్ద ఉన్న డ్రైనేజీ కాలువ కు వదులుతున్నారు. ఆ పైపులు అప్పుడప్పుడు పగిలిపోయి మురికి నీరు రోడ్డుపై చేరుతుంది దాంతో ఆ మురికి నీటివల్ల దోమలు విపరీతంగా పెరిగిపోతున్నాయి ఈ దోమల వల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. ఇకనైనా ఎమ్మెల్యే మేడం, మున్సిపల్ కమిషనర్ సారు ఈ ప్రాంతం పై దృష్టి సారించి డ్రైనేజీ కాలువలు నిర్మించాలని నాగరాజు పురం ప్రజలు కోరుతున్నారు.

## ప్రకృతి వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించాలి

### మార్కెట్ కమిటీ చైర్మన్ మునిరాజు

**శాంతిపురం మేజర్‌న్యూస్**

ప్రకృతి వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించాలని కుప్పం మార్కెట్ కమిటీ చైర్మన్ మునిరాజు పేర్కొన్నారు. శనివారం శాంతీపురం మండలం వెలుగు కార్యాలయం లో ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన రైతులు అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రస్తుతం వున్న 386 మంది రైతులను నెల లోపు రెండింతలు పెంచాలని కోరుతూ దానికి తగు చర్యలు తీసుకోవా లని అన్నారు. మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అదేశాను సారం ప్రకృతి సేద్యాన్ని ఎక్కువగా ప్రోత్సహించాలని, నాణ్యమైన అధిక దిగుబడులను ఉత్పత్తి చేసే పంటల వైపు రైతులకు మొగ్గు చూపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రకృతి సేద్యం ద్వారా పండించే పంటలకు మార్కెట్లో ఉన్న ఆదరణను రైతులకు తెలియజేయాలన్నారు అలాగే మార్కెటింగ్ సౌకర్యాలను గురించి కూడా వారికి తెలియజేసి ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్లు హరినాథ్ రెడ్డి , చంద్రకళ , డిపిఎం అమృతవల్లి, ఏ పీ ఎం శ్రీనివాసులు సీసీలు జ్యోతి మురుగేష్ గోపి భాగ్యలక్ష్మి రాజేశ్వరి అధికారులు రైతులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ ఈకేవైసీ నమోదులో పెద్దపంజాణి రెండవ స్థానం



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద వేతనదారులకు పీకేవైసీ వేగంగా వేగంగా కొనసా గు తోందని పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ అన్నారు. జిల్లాలో ఈకేవైసీ నమోదు ప్రక్రియలో పెద్దపంజాణి మండలం రెండవ స్థానంలో ఉందని, మండలంలో మొత్తం 10142మందికి ఈకేవైసీ నమోదు చేయాల్సి ఉండగా శనివారం సాయంత్రానికి 8758 మందికి ఈకేవైసి నమోదు పూర్తి చేసి ఇప్పటివరకు 86 ఆరు శాతం నమోదు ప్రక్రియ పూర్తి చేశామన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వేతనదారులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వుల మేరకు ప్రతి ఒక్కరికి ఈకేవైసీ చేయించుకోవడం తప్పనిసరని ఎంపీడీవో ఈ సందర్భంగా సూచించారు. కోగిలేరు పంచాయతీలో పొట్టగానిపల్లిలో జరుగు తున్న ఈకేవైసీ నమోదు ప్రక్రియను శనివారం ఎంపీడీవో పరిశీలించారు. గ్రామాలకు దూరంగా పొలాల వద్ద నివాసం ఉంటున్న వేతన దారులను సైతం కలసి ఉపాధి హామీ సిబ్బంది ఈకేవైసీ నమోదు ప్రక్రియను కొనసాగిస్తున్నారు. గ్రామాల్లో అందుబాటులో లేని వారిని కూడా సంప్ర దించి వారికి కూడా ఈకేవైసీ నమోదు ప్రక్రి య 100శాతం పూర్తి చేయించాలని ఎంపీ డీవో ఈ సందర్భంగా ఉపాధి హామీ సిబ్బం దిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో మురుగేషన్, టెక్నికల్ అసిస్టెంట్ సత్యనారా యణ, రెడ్డి పల్లవి, విజయలక్ష్మి, జయచంద్ర ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## ముక్కంటి సేవలో ముంబై హైకోర్టు జడ్జి



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్ :** ముంబై హైకోర్టు జడ్జి జస్టిస్ అద్వైత్ సేత్నా శనివారం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ దక్షిణ గోపురం వద్దకు చేరుకున్న ఆమెకు ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆమె స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. మృత్యుంజయ మండపం వద్ద వేద పండితుల ఆశీర్వచనం అందజేశారు. కార్యక్రమంలో ఏఈవో మోహన్, ఆలయ ఇన్స్పెక్టర్ సుదర్శన్, ఏపీఆర్ఓ రవి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం విక్రయంలో వ్యక్తి అరెస్టు



**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని లద్దిగం పంచాయతీలో పోలీసులకు సమాచారం మేరకు ట్రైనీ సబ్ ఇన్స్పెక్టర్ మణికంఠేశ్వర్ రెడ్డి మరియు సిబ్బంది దాడి నిర్వహించి చౌడేపల్లి మండలం లద్దిగం గ్రామంలో తన ఇంటి ముందర ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మద్యం అమ్ముతున్న నూర్ భాషా అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతను వద్ద నుండి 24 (180 ఎంఎల్) క్వార్టర్ బాటిల్స్ స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేయడం జరిగింది.

## లైసెన్సు లేకుండా టపాసులు విక్రయిస్తే కఠిన చర్యలు

### - టూ టౌన్ సీఐ నాగార్జున రెడ్డి




**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణంలో టపాకాయలు గోడౌన్లు ను శ్రీకాళహస్తి పట్టణం టూటౌన్ సిఐ నాగార్జున రెడ్డి తనిఖీ చేశారు. అక్రమంగా టపాసులు కలిగి ఉన్న లేక రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, లైసెన్స్ ఉన్న బాణసంచా షాపులను శనివారం తనకి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్సు లేకుండా అక్రమంగా బాణాసంచా నిలువ ఉంచిన, రవాణా చేసిన, అమ్మిన కఠినమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని తెలిపారు. ప్రజలందరూ దీపావళి సందర్భంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## ఉమ్మడి జిల్లా స్థాయికి ఎంపికైన క్రీడాకారులు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం కన్నా క్రికెట్ అకాడమీలో జరిగిన 11 మండలాలు డివిజన్ ఏంపిక పోటీలు జరిగాయి. ఈ ఎంపిక ప్రక్రియ తిరుపతి జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ పి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో జరగగా అండర్ 14 క్రికెట్ సెలక్షన్స్ నిర్వహించడం, డివిజన్ కు ఎంపిక అయినా క్రీడాకారులు ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎంపిక పోటీలలో పాల్గొనడానికి అర్హతను సాధిస్తారు. ఈ కార్యక్రమంలో పిడి లు , సతీష్, హేము, రమణ, వినోద్, బాబు, కన్నా, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## పిఈఎస్ ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స విజయవంతం..






**గుడిపల్లి, మేజర్ న్యూస్:** చిన్నారుల గాయాల పట్ల తక్షణ స్పందన ఎంత ముఖ్యమో తెలియజేసేందుకు ప్రమాద వశాత్తు గాయపడ్డ ఆరేళ్ల బాలికకు పి ఈ ఎస్ ఆసుపత్రి న్యూరో సర్జరీ విభాగం నందు నిర్వహించిన శస్త్ర చికిత్స ఉదాహరణగా నిలిచిందని మెడికల్ సూపరిం టెండెంట్ డా. సుబ్రహ్మ ణ్యం తెలియజేశారు. ఈ సంద ర్భంగా శనివారం నాడు నిర్వహిం చిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రమాదవ శాత్తు ఆడుకుంటున్న ప్పుడు గాయపడ్డ ఆరేళ్ల బాలికకు వారం రోజుల తర్వాత వ్యాధి లక్షణాలు బయటపడినట్లు ఈ సమయంలో ఎక్కువ వాంతులు, తలనొప్పి, చూపు మందగించడం, తలకుడి భాగంలో వాపు రావడంతో తమ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వ హించి ఎక్కువ సమస్య ఉన్నట్లు గుర్తిం చారని, వైద్య పరీక్షల అనంతరం సుమారు 70 సి సి పరిమాణంలో మెదడు కుడి భాగంలో పెద్ద ఫ్రంటల్ ఎక్స్ ట్రా డ్యూరల్ హెమటోమా (ఈ డి. హెచ్ )ఉన్నట్లు ఇది మెదపై ప్రాణాంతక ఒత్తిడిని కలిగి స్తుందని హేమ టోమా అనేది పుర్రె పగులు కారణంగా ఏర్పడినట్లు గ్రహించ బడిందన్నా రు. విష యం తెలుసు కున్న పిఈఎస్ ఆసుపత్రి సీనియర్ న్యూరో సర్జరీ, యోగ మరియు న్యూరో సైన్స్ అధిపతి డా. మయూర్ వినయ్ కాకు గారి నేతృత్వములో చిన్నారికి నిర్వహించిన అత్యవసర శస్త్ర చికిత్స ద్వారా ఎక్స్ ట్రా' డ్యూరల్ హెమటోమా ను విజయవంతంగా తొలగించడం లో చిన్నారి యొక్క నాడ వ్యవస్థ పూర్తిగా కోలు కొని ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు తెలియ జేశారు.

## శ్రీకాళహస్తి పట్టణంలో కబడ్డీ పోటీలు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ లో అండర్ 14 17 బాల బాలికలు కబడ్డీ జిల్లా స్థాయి పోటీలకు డివిజన్ స్థాయి ఎంపిక పోటీలు జరిగాయి, ఈ పోటీలు తిరుపతి జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ పి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో జరిగినది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే సతీమణి రిషిత రెడ్డి. బిజెపి స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కోలా ఆనంద్, పట్టణ అధ్యక్షులు విజయకుమార్ , పిఈటి పీడీలు తదితరులు పాల్గొన్నారు.

# పిఏసి ఛైర్మెన్‌ను కలసిన జనసేన నాయకులు



**గూడూరు, మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ పిఏసి ఛైర్మెన్, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ని తెనాలి పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా నాయకులు మర్యాద పూర్వకంగాకలసారు. శనివారం ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ నెల్లూరు నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్ర శేఖర్ రావ్, కృష్ణ పెన్నా రీజినల్ కో ఆర్డినేటర్స్ కోలా విజయలక్ష్మి, గుండ్లూరు నాగరత్నం ఉమ్మడి నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గం ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్, సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్, కావలి నియోజకవర్గం ఇంచార్జ్ అలహరి సుధాకర్, సర్వేపల్లి నియోజకవర్గానికి ఇంచార్జ్ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు, కోవూరు నియోజకవర్గం సమన్వయకర్త చప్పిడి శ్రీనివాసులు రెడ్డి, నెల్లూరు జిల్లా కార్యదర్శి షేక్ అలియా మరియు నెల్లూరు నగర ప్రధాన కార్యదర్శి శనివారపు అజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.



**దివిపాళెంలో పర్యటించిన ఎమ్మెల్యే:** పట్టణ పరిధిలోని దివిపాళెం పంచాయతీలో ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పర్యటించారు. శనివారం ఉదయం దివిపాళెం పంచాయతీ శ్రామిక నగర్ నందు పర్యటించి స్థానికులు పడుతున్న సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారులకు తెలిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని తెలిపారు.

# శ్రీకాళహస్తి నియోజకవర్గం యువతి, యువకులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి : ఎమ్మెల్యే బొజ్జల



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి నియోజకవర్గం నిరుద్యోగ యువత, యువకులు ఆదివారం నిర్వహించే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు పొందాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. శ్రీకాళహస్తి డివిజన్‌లో ఉన్న స్థానిక పరిశ్రమలలో ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటలకు శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సహకారంతో మెగా జాబ్ మేళా జరుగుతుంది, ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం యువతీ, యువకులు జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగాలు పొందాలని కోరారు.

# ఎమ్మెల్యే పెద్దిరెడ్డి జన్మదిన వేడుకలు



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి జన్మదిన వేడుకలను చిత్తూరు నియోజకవర్గం లోని అనేక ప్రాంతాలలో పండుగ వాతావరణం లో నిర్వహించడం జరుగుతోందని వైసిపి చిత్తూరు నియోజకవర్గ ఇంచార్జ్ విజయానంద రెడ్డి తెలిపారు. శనివారం నగరం లోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లోని ప్రసూతి విభాగం లోని పసి బిడ్డ తల్లులకు ఐదవ డివిజన్ కార్పొరేటర్ హరిణి రెడ్డి ఆధ్వర్యంలో బేబీ కిట్స్‌లను పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైసిపి చిత్తూరు నియోజకవర్గ ఇంచార్జ్ విజయానంద రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా పసిబిడ్డ తల్లులకు బేబీ కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ చూడవా చైర్మన్ పురుషోత్తం రెడ్డి, డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్, వైసిపి రాష్ట్ర మొదలియా సంఘం కార్పొరేషన్ చైర్మన్ జ్ఞాన జగదీష్, వైసీపీ నాయకులు గాయత్రి దేవి అంజలి నారాయణ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష



**పలమనేరు మేజర్ న్యూస్:** పలమనేరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఇరిగేషన్ శాఖా అధికారులతో నిర్వహించిన సమీక్షలో పాల్గొన్న శాసన సభ్యులు అమరనాథ రెడ్డిఈ సందర్భంగా ప్రస్తుతం కురుస్తున్న వర్షాల ధాటికి చెరువు కట్టల సామర్థ్యంపై ఆరా తీశారు. మున్సిపల్ పరిధిలోని నీళ్ళకుంట పాఠశాల ఆవరణలో చేరిన నీటిని వెంటనే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా మళ్లించి చర్యలు తీసుకోవాలని అదేవిధంగా అత్యవసరంగా చేపట్టాలసిన చెరువు పనులపై దృష్టి సారించాలని సూచించారు. ఈ సమీక్షలో ఇరిగేషన్ డిఈ చొక్ల నాయక్,ఏఈ లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఇరుగులంలో సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



**సత్యవేడు మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు మండలం ఇరుగుళం గ్రామంలో నూతన సిమెంటు రోడ్డు నిర్మాణానికి స్థానిక ఎంపీపీ ప్రతిమసుశీల్ కుమార్ రెడ్డి భూమి పూజ చేశారు. శనివారం రాళ్లకుప్పం టు ఆరూరు మెయిన్ రోడ్డు ఇరుగుళం సచివాలయం ప్రధాన వీధి వద్ద ఎంపీపీ ప్రతిమసుశీల్ కుమార్ రెడ్డి శాస్త్రోప్తంగా పూజలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టి నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీపీ ప్రతిమ సుశీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సచివాలయం ప్రధాని వీధి 425 మీటర్ల మేర సిమెంట్ రోడ్డును నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్తు పరిపాలనాధికారి త్రివిక్రమరావు,పంచాయతీ సెక్రటరీ సాయి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాజేష్,గ్రామ సర్పంచ్ శేఖర్,గ్రామస్తులు శ్రీరామచంద్రారెడ్డి,శ్రీధర్ రెడ్డి, హరినాథ్ రెడ్డి,బాబు రెడ్డి,మునికృష్ణారెడ్డి,నరేష్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి,శశిధర్ రెడ్డి,కాశీ ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయానిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాశిం



**గూడూరు, మేజర్‌న్యూస్:** అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చికిత్స చేసుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 19 లక్షల 46 వేల 845 రూపాయుల- 39 చెక్కులను శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవటం కోసం ఎమ్మెల్యే సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని, వారు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని ఈ సందర్భంగా సునీల్ కుమార్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసులు, రూరల్ అధ్యక్షులు వెంకటేశ్వర్లురాజు, కోట అధ్యక్షులు పలగాటి భాస్కర్‌రెడ్డి, వాకాడు చిట్టమూరు నాయకులు పట్టణ నాయకులు తదిరతల పాల్గొన్నారు.

# వానెల్లూరు అడవి భూముల వెబ్లాండ్ నమోదులో 16 మంది నిందితులపై కేసు నమోదు



**సత్యవేడు మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు మండలం వానెల్లూరు గ్రామంలో 300 ఎకరాల అడవి భూములకు సంబంధించి రెవెన్యూ వెబ్లాండ్లో అక్రమ నమోదులో 16 మంది నిందితులపై కేసు నమోదు చేసినట్టు స్థానిక పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళినాయుడు పేర్కొన్నారు.శనివారం పోలీసు సర్కిల్ కార్యాలయంలో దీనిపై సత్యవేడు తహసిల్దారు రాజశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నమోదైన కేసు వివరాలను ఆయన మీడియా సమావేశంలో వెల్లడించారు.ఈ సందర్భంగా సిఐ మురళినాయుడు మాట్లాడుతూ వానెల్లూరు గ్రామంలో సర్వే నెంబరు 197లో 287.64 ఎకరాలు తంబి అలియాస్ రాజ పెళ్లై పేరుపై ఉన్నట్టు రెవెన్యూ ఎస్‌ఎల్‌ఆర్ రికార్డులో ఉందన్నారు.తదుపరి ఈ భూమి నాలుగు సబ్ డివిజన్లుగా విభజించి ఇందులో 197/1 లో 252.16 ఎకరాలు1972లో గెజిట్ నోటిఫికేషన్ ద్వారా అడవి భూములుగా ప్రకటించారన్నారు.అయితే ఇదే సర్వే నంబర్ భూములను 197/1 ఏ నుంచి ఎఫ్ వరకు చెన్నైకి చెందిన ఆరు మంది పేర్లపై 2024 జూన్ 12వ తేదీన రెవెన్యూ వెబ్ల్యాండ్లో నమోదు చేయడం జరిగింది అన్నారు.పైగా ఈ భూముల నమోదులో రెవిన్యూ సిబ్బంది అతి తెలివి ప్రదర్శించి సాదా బైనామ ద్వారా అప్పటికే మల్లీశ్వరి పేరుతో ఉన్న సర్వే నెంబరు 186-2 ఏ2, హనుమంతు బాతమ్మ పేరుతో సర్వే నెంబరు 138/2 కు సంబంధించిన వెబ్లాండ్ తెరచి నమోదు చేశారన్నారు.అయితే ఈ ప్రక్రియలో అప్పటి తహసిల్దార్ రామాంజనేయులు వేలి ముద్రలు వేస్తేనే వెబ్ల్యాండ్లో నమోదు అవుతుందన్నారు.అప్పటి తహసిల్దారు రామాంజనేయులు 2024 ఫిబ్రవరి 7వ తేదీ నుంచి జూలై 27వ తేదీ వరకు ఇక్కడ పనిచేశారన్నారు.పైగా అప్పటి కన్నావరం సచివాలయ వీఆర్వో భార్గవ్, ఆయన సతీమణి తేజస్వి,అప్పటి సచివాలయ సిబ్బంది పూర్ణచందు నాయుడు ఆధార్ కార్డులతో పట్టాదార్ పాస్ పుస్తకాల కోసం దరఖాస్తు చేసుకోవడంతో పాటు లేని భూములను రికార్డులతో విక్రయించడానికి చెన్నైకి చెందిన ఆరు మంది పక్క స్కెచ్ కూడా వేశారన్నారు.అటవీ భూముల సంబంధించి రెవెన్యూ, అటవీ క్షేత్ర అధికారుల ఉమ్మడి సర్వే కూడా చేయించడం జరుగుతుందన్నారు. సర్వే నెంబరు 197/1 లోని అడవి భూములు యధా స్థితిలో ఉండగా ఇదే సర్వే నంబర్ను ఆరు సబ్ డివిజన్లుగా ఇతరుల భూ ఖాతాలోకి వెళ్లి నమోదు చేశారన్నారు.

# ప్రసన్న వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కోలేటి ఆదిమూలం



**వరదయ్యపాలెం మేజర్ న్యూస్:** వరదయ్యాపాలెం మండలం, పెద్ద పాండూరు గ్రామపంచాయతీ సిద్దేశ్వర పురం లో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి పెరిటాశి నెల బ్రహ్మోత్సవాలలో సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పాల్గొన్నారు.స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొనేందుకు విచ్చేసిన ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు సాదర ఆహ్వానం పలికి, వేద పండితుల ఆశీర్వచనాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో జరిగేలాంటి కార్యక్రమాల వల్ల ప్రజల్లో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని ఆయన ఆహ్వానించారు.

# పలువురు డైరెక్టర్లకు ఘనంగా సత్కారం



**పెళ్లకూరు మేజర్‌న్యూస్ :** సూళ్లూరుపేట నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో పలు విభాగంలో ఉన్న పలువురికి నామినేటెడ్ పదవులు దక్కాయి. ఈ సందర్భంగా సూళ్లూరుపేట నియోజకవర్గ ఐటీడీపి ప్రధాన కార్యదర్శి జడపల్లి వెంకటేశ్వర్లు గౌడ్,పెళ్లకూరు మండల ఐటీడిపి అధ్యక్షులు బడికాల శ్రీనివాసులు గౌడ్ ఆధ్వర్యంలో నాయుడుపేటలోని శ్రీనివాస కళ్యాణ మండపం నందు నూతన పదవీ బాధ్యతలు చేపట్టిన వాటికీ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా చిల్లకూరు పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ గా పెళ్లకూరు గోపాల్ కృష్ణా ను, నాయుడుపేట ఎ.ఎం.సి డైరెక్టర్ గా కోటేశ్వరరావు ను,నెలబల్లి పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ గా సంచి విజయ్ కుమార్ ను, నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ గా సంపూర్ణమ్మను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఇలాంటి పదవులు మరెన్నో దక్కించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో దార్ల రాజేంద్ర, పరసా రాజ, సుజాతమ్మ,డక్కిలి సుమన్, హేమంత్ సాయి , పుణీత్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# టిడిఆర్ బాండ్స్ వద్దు నగదు సెటిల్మెంటే ముద్దు

**- హై రోడ్డు భావన యజమానుల సంక్షేమ సంఘం నాయకుల డిమాండ్**




**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** చిత్తూరు హై రోడ్డు భవన యజమానుల సంక్షేమ సమావేశం శనివారం నగరంలో ఓ ప్రైవేటు భవనం నందు ఆ సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మనోహర్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హై రోడ్డు భవన యజమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భవన యజమానులు సమావేశంలో మాట్లాడుతూ తమకు టిడిఆర్ బాండ్లు వద్దని, నగదు నష్టపరహారమే కావాలంటూ చిత్తూరు హై రోడ్డు బిల్డింగ్ యజమానులు డిమాండ్ చేశారు. రోడ్డు విస్తరణ పనులకు స్థలాన్ని కోల్పోతున్న తాము రోడ్డు విస్తరణ పనులకు వ్యతిరేకం కాదని 2013 భూ సవరణ చట్టం మేరకు నాలుగింతలు నష్టపరిహారం ను నవదు రూపంలో చెల్లించాలని పట్టుబట్టారు.. అదే క్రమంలో 80 అడుగులు మాత్రమే తాము సమర్థిస్తామని ఆపైన ఎట్టి పరిస్థితులను ఒప్పుకోమని స్పష్టం చేశారు.. అదేవిధంగా భవన నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ నిబంధనల మేరకు చెల్లించాలని నష్టపరిహారం చెల్లించాలన్నారు... 17 సంవత్సరాలుగా పోరాడుతున్నప్పటికీ ప్రభుత్వాలు ఎమాత్రం కూడా తమకు న్యాయం చేయడం లేదని వాపోయారు.. జనసేన పార్టీకి చెందిన నాయకుడు దయారాం మాట్లాడుతూ చట్టం ప్రకారం తమకు నష్టపరిహారం చెల్లించకపోతే ఊరుకోమన్నారు ఈ విషయంపై పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. చిత్తూరు ఎమ్మెల్యే హైవే బాధితుల న్యాయం చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఒక జాను స్థలం కూడా ఇచ్చే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు హరికృష్ణ అబ్దుల్ రహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# గుండె మార్పిడి విజయవంతం

**14 ఏళ్ల బాలుడికి 28 ఏళ్ల యువకుడి గుండె అమరిక**
**4:30 గంటల పాటు కొనసాగిన ఆపరేషన్**
**ఇప్పటి వరకు 21 గుండె మార్పిడులు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని టీటీడీ శ్రీ పద్మావతి చిల్డ్రన్స్ కార్డియాక్ కేర్ సెంటర్లో శుక్రవారం 21వ గుండె మార్పిడిని వైద్యులు విజయవంతంగా పూర్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం 14 ఏళ్ల బాలుడికి 28 ఏళ్ల యువకుడి గుండెను అమర్చారు. 4:30 గంట. లపాటు వైద్యుల బృందం శ్రమించి గుండె అమరికను విజయవంతంగా పూర్తి చేశారు. ఇప్పటి వరకు ఈ ఆసుపత్రిలో 21 మందికి గుండె మార్పిడీలు పూర్తి చేశారు. తిరుపతి జిల్లా సత్యవేడు మండలం , సీతారామ పేట గ్రామంలో నివాసము ఉండు మదన్ , పరమేశ్వరి దంపతుల కుమారుడు లిఖిత్ (14 ) సత్యవేడు మండలం ,పుదుకుప్పం జడ్పీ హైస్కూల్లో పదో తరగతి చదువుతున్న బాలుడికి గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్నాడు. వ్యాధి తీవ్రం కావడంతో కుటుంబ సభ్యులు చెన్నైలోని ప్రముఖ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. వైద్య పరీక్షలు నిర్వహించగా గుండె పూర్తిగా పాడైపోయిందని తక్షణం గుండె మార్పిడి అవసరం అని తేల్చారు. పేద కుటుంబం కావడంతో ఉచితంగా గుండె మార్పిడి చేసుకోవాలంటే తిరుపతి శ్రీ పద్మావతి కార్డియాక్ కేర్ సెంటరకు వెళ్లాలని సూచించారు. గత నెల 7వ తేదీన ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యాడు. ఆటు నుంచి పద్మావతి కార్డియాక్ కేర్ ఆసుపత్రి వైద్యులు ఆ బాలుడికి చికిత్స అందిస్తూ వస్తున్నారు. గుండె ఆవసరాన్ని అవయవదాన్ వెబ్‌సైట్‌లో నమోదు చేయించారు.

**అవయవ దానానికి ముందుకొచ్చిన విజయ్ కృష్ణ కుటుంబ సభ్యులు....** గుంటూరు ప్రాంతానికి చెందిన విజయ్ కృష్ణ (28) రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. యువకుడికి గుంటూరు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స అందించారు. విజయ్‌కృష్ణ బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు ప్రకటించారు. యువకుడి కుటుంబ సభ్యులు అవ యువ దానానికి ముందుకు వచ్చారు. దీంతో అప్పటికే అవయవ దాన్‌లో నమోదు చేసుకున్న 12 ఏళ్ల యువకుడికి గుండె అత్యవసరమని గుర్తించారు. సమాచారాన్ని పద్మావతి కార్డియాక్ కేర్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ్ రెడ్డికి సమాచారం అందించారు. వైద్యుల బృందాన్ని కిమ్స్ ఆస్పత్రికి పంపించి గుండెను సేకరించారు. గుంటూరు, తిరుపతి జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలకు సమాచారం ఇచ్చారు. గుండెను తీసుకొచెందుకు గ్రీన్ ఛానల్‌లను ఏర్పాటు చేశారు. ఎయిర్ అంబులెన్స్ ద్వారా గుంటూరు నుంచి రేణిగుంట విమానాశ్రయానికి మూడు గంటల పది నిమిషాలకు తీసు కొచ్చారు. గ్రీన్ ఛానల్ ద్వారా మూడు గంటల 30 నిమిషాలకు పద్మావతి ఆసుపత్రికి తీసుకు వచ్చారు. 2గంటల 45నిమిషాల్లోనే గుంటూరు కిమ్స్ ఆసుపత్రి నుంచి తిరుపతి పద్మావతి ఆసుపత్రికి గుండెను విజయవంతంగా తీసుకు రాగలిగారు. సరిగ్గా మధ్యాహ్నం 3 గంటల 30 నిమిషాలకు గుండె మార్పిడి చికిత్సను ప్రారంభించారు. రాత్రి 8 గంటలకు సరిగ్గా నాలుగు గంటల 30 నిమిషాల పాటు గుండె మార్పిడి చికిత్సను వైద్యుల బృందం విజయవంతంగా పూర్తి చేసింది ఆసుపత్రి డైరె క్టర్ డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి, డాక్టర్ సందీప్, డాక్టర్ హర్ష డాక్టర్ మధులతో కూడిన వైద్యుల బృందం గుండె మార్పిడి చికిత్సలో పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల కళ్ళల్లో ఆనందభాష్పాలు

తమ బిడ్డ లిఖిత్‌కు గుండె మార్పిడి చికిత్స విజయవంతం చేసిన తిరుపతి శ్రీపద్మావతి కార్డియాక్ కేర్ సెంటర్ డాక్టర్లకు ధన్యవాదాలు తెలిపారు. మదన్ వృత్తిరీత్యా ట్రాక్టర్ డ్రైవర్ పరమేశ్వరి ఇంటి పనులు చేస్తూ జీవనం సాగిస్తుంటారు ఇలాంటి పరిస్థితుల్లో కుమారుడికి మంచి వైద్యం అందించాలని ఉద్దేశంతో చెన్నైలోని విజయ హాస్పిటల్‌కి సుమారు రెండు లక్షల రూపాయలు ఖర్చు చేసి తర్వాత తిరుపతికి రావడం జరిగిందని తెలిపారు. శ్రీ వెంకటేశ్వర స్వామి కృప కటాక్షంతో ఈరోజు నా బిడ్డ క్షేమంగా ఉన్నాడని మేము ఎంతో సంతోషిస్తున్నామని వారుతెలిపారు.



**తండ్రి మదన్, తల్లి పరమేశ్వరి**

## ప్రధాని మైత్రితో రైతులకు భరోసా : వీసీ జెవి రమణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** దేశ ప్రధాని నరేంద్ర మోదీ అందించిన మైత్రితో రైతులకు భరోసా





లభిస్తుందని ఎస్వీ వెటర్నరీ యూనివర్సిటీ విసి జె.వి.డాక్టర్ రమణ అన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా ఆవిష్కరించిన మల్టిపర్పస్ ఆర్టిఫిషియల్ ఎన్సెమినేషన్ టెక్నీషియన్ ఇన్ రూరల్ ఇండియా(మైత్రి) కార్యక్రమంలో ఎస్వీ వెటర్నరీ యూనివర్శిటీలోని ఆడిటోరియంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూనివర్శిటీ వీసీ జేవి. డాక్టర్ రమణ, అసోసియేట్ డీన్ డాక్టర్ జగపతి రామయ్యలు పాల్గొన్నారు. వీసీ మాట్లాడుతూ భారత ప్రధాని మోదీ ఆలోచనలతో కేంద్ర ప్రభుత్వానికి చెందిన జాతీయ పాల అభివృద్ధి బోర్డు (ఎన్ఐడిబి), జంతు సంవర్ధక, పాత ఉత్పత్తి శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ యువతకు శిక్షణ ఇవ్వడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. గ్రామ స్థాయిలో కృతిమ గర్భధారణ, ప్రజల సలహాలు, టీకాలు, ప్రాథమిక వెటర్నరీ ప్రథమ చికిత్స సేవలపై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించి, వారిలో సామర్థ్యాన్ని పెంచి మైత్రీలను ఏర్పరచడం జరుగుతుందన్నారు. దేశ వ్యాప్తంగా 38వేల మైత్రీల సాధన లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. అనంతరం యూనివర్శిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ కార్యక్రమాలు, పరిశోధనలను వారికి వివరించారు. అనంతరం ప్రధాన నరేంద్ర మోది ప్రసంగాన్ని వీడియో ద్వారా రైతులకు చూపించారు. ఈ కార్యక్రమంలో యూనివర్శిటీ అధికారులు డాక్టర్ బి.శోభామణి, డాక్టర్ సిహెచ్ శ్రీలత, డాక్టర్ సుజాత, ఏర్పేడు, శ్రీకాళహస్తి, రామచంద్రాపురం, తిరుపతి రూరల్, చంద్రగిరి మండలాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

## ఎస్వీయూలో చిరుత కలకలం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీ యూనివర్సిటీలో చిరుత ఉద్యోగులను విద్యార్థులను భయాందోళనకు గురిచేస్తుంది. శుక్రవారం రాత్రి ఎంప్లాయిస్ క్వార్టర్స్ సమీపంలో సంచరిస్తూ నిఘా నేత్రాలకు చిక్కింది. దీంతో ఆ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. చిరుత సంచారంతో అధికారులు అప్రమత్తమయ్యారు. విషయం తెలుసుకున్న విసి ఆచార్య నర్సింగరావు





ఎస్వీయూస్టాఫ్ క్వార్టర్స్ సమీపంలో పులి సంచారంపై విశ్వవిద్యాలయ సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఆ పరిసరాల్లో ఆయన పరిశీలించి సెక్యూరిటీ సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చారు. చిరుత సంచారంపై అటవీశాఖ అధికారులకు సమాచారం అందించే ఏర్పాట్లు చేశారు. ఆయా ప్రాంతాల్లో నివసించే కుటుంబాలు, ఆ ప్రాంతంలో తిరుగే వారికి తెలిసేలా బారికేడ్లను, ఫ్లెక్సీలు ఏర్పాటుచేశారు. గతంలో ఇదేవిధంగా పులి సంచరించడంపై విద్యార్థులు ఉద్యోగులు భయాందోళనకు గురయ్యారు. ఇప్పటికైనా ఎస్వీయూ, ఫారెస్ట్ అధికారులు సమన్వయంతో పులి జాడను తెలుసుకునేందుకు చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, ఉద్యోగులు కోరుతున్నారు.

## పురపాలక సంఘంలో అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే సమీక్ష

**పనులు వెంటనే చేపట్టండి**

**గూడూరు, మేజర్‌న్యూస్:** పురపాలక సంఘం పరిధిలో 15వ ఆర్థిక సంఘం నిధులతో మంజూరైన అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ సూచించారు. శనివారం ఉదయం పురపాలకసంఘం కార్యాలయంలో అధికారులు, గుత్తేదారులు పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలో మంజూరైన అభివృద్ధి పనులను టెండర్లలో దక్కించుకున్న గుత్తేదారులు పనులు ప్రారంభించాలన్నారు. వర్షాలు వచ్చే సమయానకి మురుగు కాలువల నిర్మాణం, కాలువల్లో పూడిక తీత పనులు పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా అమృత పథకం కింద మంజూరైన పనుల వివరాలు



తెల్సుకుని వాటిన వెంటనే చేట్టాలని పేర్కొన్నారు. నిధులు సమస్య లేదని పనులు పూర్తి అయిన వాటికి బిల్లులు చెల్ఇంచడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో కమిషనర్ వెంకటేశ్వర్లు తెలుగుదేశం నాయకులు శీలం కిరణ్‌కుమార్, పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచురామయ్య, చంద్రమౌళి, అబ్దుల్ రహీమ్, ఇజ్రాయేల్ కుమార్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో లక్ష్యాలు చేరుకోవాలి: మన్నెం రామిరెడ్డి

**తల్లిదండ్రులు కలలను నెరవేర్చాలి : ఏఎస్పీ రవిమనోహరాచారి**
**విద్యార్థుల ఉన్నత భవిష్యత్ కళాశాల లక్ష్యం**
**డైరెక్టర్ మన్నెం అరవింద్ కుమార్ రెడ్డి**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విద్యార్థులందరూ క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి తమ లక్ష్యాలను చేరుకోవాలని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ మన్నెం రామిరెడ్డి పిలుపునిచ్చారు. కరకంబాడి రోడ్డు లోని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నూతనంగా బీటెక్ కోర్సులో చేరిన విద్యార్థులకు ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.





ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా విచ్చేసి మాట్లాడుతూ తల్లిదండ్రులు బిడ్డల భవిష్యత్తు కోసం శ్రమించి ఇంజనీరింగ్ విద్యకు పంపుతారని, ఇదే సమయంలో విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయ సాధన కోసం శ్రమించాలని సూచించారు. శ్రీరామ కళాశాల విద్యార్థి జీవితంలో ఉన్నత



లక్ష్యం చేరుకొని తిరిగి ఇదే కళాశాలలో నిర్వహించే కార్యక్రమానికి అతిధిగా వచ్చినప్పుడు తాను చాలా సంతోషపడతానన్నారు. అనంతరం ఏఎస్పి రవిమనోహరా ఆచారి మాట్లాడుతూ తల్లిదండ్రుల కలలను సాకారం చేయడానికి, ఉన్నత లక్ష్యాలు చేరుకుని ఆర్థికంగా ఎదిగి సమాజంలో తమకంటూ ఒక స్థానాన్ని సంపాదించుకోవాలని సూచించారు. నూతన టెక్నాలజీ ప్రపంచంలో సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తమై వారి తల్లిదండ్రులను జాగృతులను చేయాలన్నారు. ఎంతో విలువైన భవిష్యత్తును చెడు వ్యసనాలకు, అక్రమ పద్ధతిలో డబ్బులు సంపాదించడానికి వినియోగించొద్దన్నారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ మన్నెం అరవింద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థుల పట్ల ప్రత్యక్ష స్వీయ పరిశీలన చేస్తున్నామన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి. పలు పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను, ధృవపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట డీఎస్పీ యు.శ్రీనివాసరావు, సీఐ జయచంద్ర, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జయచంద్ర, వైస్ ప్రిన్సిపాల్ వాసు, కళాశాల విభాగాధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదలకు కార్పొరేట్ వైద్య నిపుణులతో ఉచిత వైద్యసేవలు

**చిత్తూరు పివికేఎన్ కళాశాల ప్రాంగణంలో మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు**

**కార్పొరేట్ వైద్య నిపుణులచే ఉచిత వైద్య శిబిరం నిర్వహణ, ఉచిత మందుల పంపిణీ**

**బెంగళూరు, హైదరాబాద్ నుండి వచ్చిన వైద్య నిపుణుల ద్వారా ఉచితంగా వైద్యం**

**ప్రతి 3 లేదా 6 నెలలకు ఒక సారి వైద్య శిబిరం ఏర్పాటుకు జిల్లా యంత్రాంగం కృషి**

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** పేదలకు కార్పొరేట్ వైద్య నిపుణుల ద్వారా ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా అందించామని చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు. శనివారం



చిత్తూరు పట్టణం పివికేఎన్ కళాశాలలో ఉచిత వైద్య శిబిరాన్ని చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు,జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ ఆముద, చూడా చైర్మన్ కటారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, ఆర్డీవో శ్రీనివాసులు, డిఆర్డిఏ పిడి శ్రీదేవి, జడ్పీ సీఈఓ రవికుమార్, అధికారులు, చిత్తూరు పార్లమెంటు ప్రధానకార్యదర్శి కోదండయాదవ్ పాల్గొన్నారు. ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ చిత్తూరు పట్టణంలో జిల్లా యంత్రాంగం కృషితో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకునే స్థితిలో లేని పేద వారికి మెరుగైన ఉచిత వైద్యం అందించడమే లక్ష్యంగా వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతున్నదన్నారు. శిబిరంలో రెయిన్ బో, ఐ ఫౌండేషన్, అరవింద్ ఐ ఆసుపత్రుల లాంటి కార్పొరేట్ ఆసుపత్రులకు చెందిన వైద్యులు ద్వారా వైద్యం అందించడంతో పాటు మందులు, కళ్ళ అద్దాలు ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరాల్లో ఆర్థోపెడీషియన్, న్యూరాలజిస్ట్ లు, ల్యాబ్ డయోగ్నసిస్ట్ లు, గైనకాలజిస్ట్ లు, కంటికి సంబంధించిన వైద్యులు, జనరల్ మెడిసిన్ వైద్యులు, కార్డియాలజిస్ట్ లు, ఈసీజీ, అల్ట్రా సౌండ్ టెక్నీషియన్ లు పాల్గొన్నారన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య శిబిరం ద్వారా బెంగళూరు, హైదరాబాద్ నగరాల నుండి వచ్చిన కార్పొరేట్ వైద్య నిపుణుల ద్వారా ఉచితంగా వైద్యం అందించడం జరుగుతుందన్నారు. వైద్య శిబిరం ఏర్పాటులో జిల్లా యంత్రాంగం నుండి డిఎం అండ్ హెచ్ఓ, డిఆర్‌డిఏ, డ్వామా పిడిలు, చిత్తూరు ఆర్డిఓ లు కృషి చేశారన్నారు. చిత్తూరు పట్టణం పరిసరాల ప్రాంతాల నుండి సుమారు 4వేల మంది ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకున్నారని ఆశిస్తున్నామన్నారు. కార్పొరేట్ వైద్య నిపుణుల ద్వారా గుండె, నరాలు, కంటి సమస్యలతో పాటు బి పి, షుగర్ లాంటి సమస్యలకు ఉచిత వైద్యం అందించడం తో పాటు ఉచితంగా మందుల పంపిణీ జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలన్నారు. ఇలాంటి వైద్య శిబిరాలు 3 లేదా 6 నెలలకు ఒక సారి ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలోడీఎంహెచ్వోసుధారాణి, డిసిహెచ్ఎస్ పద్మాంజలి, మున్సిపల్ కమిషనర్, నరసింహ ప్రసాద్, ఇతర వైద్య సిబ్బంది, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాల జోలికి వస్తే ఖబడ్దార్ : హోంమంత్రి అనిత

**దళితుల్ని అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేస్తే సహించం**

**రాజకీయ ముసుగులో నేరస్తులు ఆటలు సాగనివ్వం**

**మత విధ్వంసాలను రెచ్చగొడితే చూస్తూ ఊరుకోం**

**అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన వైసీపీ నిందితుడు**

**చిత్తూరు పోలీసులను అభినందించిన హోం మంత్రి**

**అంబేద్కర్‌కు ఘన నివాళి అర్పించిన హోం మంత్రి**



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాల జోలికి వస్తే ఉపేక్షించబోమని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. చిత్తూరు జిల్లా, గంగాధర నెల్లూరు నియోజకవర్గం వెదురుకుప్పం మండలంలోని దేవళంపేటలో శనివారం జరిగిన బహిరంగ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అక్టోబర్ 2న దేవళంపేటలోని అంబేద్కర్ విగ్రహానికి నిప్పుపెట్టిన ఘటనపై హోంమంత్రి అనిత ఆ గ్రామానికి చేరుకున్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో హోం మంత్రి వైసీపీ నాయకులపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. దళితుల్ని అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శాంతిభద్రతల విషయంలో గట్టి చర్యలు తీసుకున్నారన్నారు. వైసిపి నాయకులు విగ్రహాలను ధ్వంసం చేయడం, నిప్పు పెట్టడం లాంటి దుశ్చర్యలకు పాల్పడడం ప్రజలు గమనిస్తున్నారని, త్వరలోనే వారికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయని ఆమె అన్నారు. వైసీపీ పార్టీది నేరప్రవృత్తి గల పార్టీ అని ఆమె మండిపడ్డారు. మత కలహాలను సృష్టిస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. అంబేద్కర్ ఆశయాలతో ఉప ముఖ్యమంత్రి అయిన నారాయణ స్వామి అంబేద్కర్ విగ్రహానికి నిప్పంటించిన నిందితుడు గోవిందును వెనకేసుకోవడం అతని విజ్ఞతకే వదిలేస్తున్నామని ఆమె అన్నారు. దళితుడిగా ఉండి దళిత జాతికి జరిగిన అవమానాన్ని గుర్తించలేని నారాయణస్వామికి రాజకీయ భవిష్యత్తు లేదన్నారు. అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన నిందితుడిని గుర్తించి అరెస్టు చేసిన చిత్తూరు పోలీసులను హోం మంత్రి అనిత అభినందించారు. సమావేశంలో చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, గంగాధర్ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం.థామస్, పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్, మదకశిర శాసనసభ్యులు రాజు, చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ తుషార్ డూడిలు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దిరెడ్డి జన్మదిన వేడుకలు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుట్టినరోజు వేడుకలు శనివారం ఎస్వీయూ పాలక మండలి మాజీ సభ్యుడు, వైఎస్ఆర్సీపీ ఎస్సీ విభాగం నేత మల్లారపు మధు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అలిపిరి పదాల మండపం వద్ద 75 కొబ్బరికాయలు కొట్టి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి నిండు నూరేళ్ళ అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని శ్రీవారిని వేడుకున్నారు. అనంతరం అలిపిరి వద్ద పద్మావతి వృద్ధాశ్రమంలో వృద్ధుల మధ్య భారీ కేకును కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అలాగే ఆశ్రమంలోని వృద్ధులకు పండ్లు, అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీపద్మావతి వృద్ధాశ్రమం నిర్వాహకులు మునీంద్ర నాయక్, హేమ సుందర్ రెడ్డి, చిన్న రాయుడు, శ్రీరాములు నాయక్, హరిప్రసాద్ నాయక్ పాల్గొన్నారు.



## నిండుకుండను తలపిస్తున్న ఎన్టీఆర్ జలాశయం

**ఐదు గేట్లు ఎత్తి దిగువకు వరద నీరు విడుదల**

**ఎన్టీఆర్ జలాశయాన్ని సందర్శించిన ఇరిగేషన్ అధికారులు**

**దిగువప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్‌జలాశయం పూర్తిగా నిండి నిండు కుండల దర్శనమిస్తుంది. జలాశయానికి ఎగువనున్న మండలాల్లో భారీగా వర్షపాతం నమోదు కావడంతో వరద నీరు భారీగా ఎన్టీఆర్ జలాశయానికి చేరుకుంది. ఎన్టీఆర్ జలాశయం 109.17 ఎంసిఎఫ్టి సామర్థ్యం కాగా ఈ జలాశయానికి భారీగా వరద నీరు చేరడంతో నిండుకుండల దర్శనమిస్తుంది. అయితే అరేబియా మహా సముద్రంలో ఏర్పడిన 'శక్తి' తుఫాను 'ఇది తీవ్ర వాయుగుండంగా మారిందని వాతావరణ శాఖ చెబుతోంది. ముఖ్యంగా ఏపీలోని రాయలసీమ జిల్లాల్లో ఈనెల 8 నుండి 11 వరకు భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ ఐఎండి హెచ్చరించింది. కురిసిన భారీవర్షాల వల్ల ఎన్టీఆర్ జలాశయం పూర్తిగా నిండి





పోయింది. ఎన్టీఆర్ జలాశయానికి ఎగువనున్న ఐరాల, వ్రాతలవట్టు, రొంపిచర్ల, సదం, పులిచర్ల, తవణంపల్లి మండలంలో అధిక వర్షపాతం నమోదు కావడంతో ఆ మండలాల నుండి కాలువల ద్వారా భారీగా ఎన్టీఆర్ జలాశయానికి వరదరావడంతో పూర్తిగా నిండి నిండుకుండలా మారింది. దీంతో శనివారం ఉదయం దీంతో ఇరిగేషన్ ఈఈ మురళి, ఏఈ భరత్‌లు ఎన్టీఆర్ జలాశయాని సందర్శించి దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎన్టీఆర్ జలాశయం నుండి సుమారు 3,500 క్యూసెక్కుల నీటిని 5 గేట్లు తెరిచి దిగువకు విడుదల చేశారు. అదేవిధంగా ముందస్తు జాగ్రత్తలు భాగంగా దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, చిత్తూరు పెనుమూరు మార్గమధ్యంలోని కలవగుంట జలాశయం వద్ద భద్రత ఏర్పాట్లు చేయాలంటూ రెవెన్యూ పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జలాశయం నుండి దిగువ ప్రవహించే వరదనీరు పెనుమూరు మండలం నుండి గంగాధర్ నెల్లూరు మండలాల్లో ప్రజలను అప్రమత్తం ఉండాలని అధికారులు ఆదేశాలను జారీచేశారు. రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల జలాశయానికి వరద నీరు భారీగా వచ్చే అవకాశం ఉందని. ఇరిగేషన్ అధికారులు రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు ఎన్టీఆర్ జలాశయం నీటి సామర్థ్యాన్ని పర్యవేక్షిస్తున్నారు.

## హైకోర్టు న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన చిత్తూరు ఎస్పీ

**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** శనివారం చిత్తూరు జిల్లాకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి, చిత్తూరు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జ్ న్యాయమూర్తి బి.కృష్ణ మోహన్‌ను జిల్లా ఎస్పీ తుషార్ డూడి మర్యాద పూర్వకంగా కలిశారు. చిత్తూరు కోర్టు కార్యాలయంలో న్యాయమూర్తిని పూల మొక్కను అందజేసి ఆత్మీయంగా స్వాగతించారు. జిల్లాన్యాయ వ్యవస్థ అభివృద్ధి, పోలీసు, న్యాయ వ్యవస్థ మధ్య సమ



న్వయం, న్యాయ పరిపాలనలో వేగం, ప్రజలకు న్యాయం చేరువ చేసే విధానాలపై ఎస్పీ తుషార్‌డూడి న్యాయ మూర్తితో స్నేహపూర్వకంగా చర్చించారు. జిల్లా పోలీసుశాఖ నుండి సమగ్ర న్యాయసహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం చిత్తూరు సబ్‌డివిజన్ డీఎస్పీ సాయినాథ్ కూడా న్యాయమూర్తి బి.కృష్ణ మోహన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. జిల్లా కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులు, న్యాయాధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు. న్యాయమూర్తి బి.కృష్ణ మోహన్ పోలీసు శాఖ చేస్తున్న సేవలను అభినందిస్తూ, న్యాయవ్యవస్థకు సహకారం అందించాలని సూచించారు. చిత్తూరు జిల్లా న్యాయ, పోలీసు శాఖల మధ్య ఉన్న సత్సంబంధాలు ప్రజలకు న్యాయం త్వరితంగా అందించేందుకు దోహద పడతాయన్నారు. ఈ కార్యక్రమం ప్రశాంతంగా, స్నేహపూర్వక వాతావరణంలో సాగింది.

# బాలికలు చిన్నతనం నుంచే తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకటప్రసాద్




**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** బాలికలు చిన్నతనం నుంచే తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకటప్రసాద్ సూచించారు. ఈ మేరకు శనివారం సాయంత్రం స్థానిక సంజయ్ గాంధీ కాలనీలోని బీఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో రియల్ సంస్థ సౌజన్యంతో అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డా వెంకటప్రసాద్ మాట్లాడుతూ బాలికల్లో తరచూ రక్త హీనత లోపిస్తుందని, ప్రతి మూడు నెలలకు ఒకసారి హెచ్ బి ఏ 1 సి పరీక్షలను చేసుకొని రక్త హీనతను పెంపొందించుకోవాలని తెలిపారు. రియల్ సంస్థ ప్రతినిధి రామారావు మాట్లాడుతూ ప్రతి ఏటా తమ రియల్ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే క్రమంలో ప్రతి ఏడాది జిల్లా వ్యాప్తంగా వున్న తమ రియల్ సంస్థ ప్రతినిధులు పెద్ద ఎత్తున బాలికా వివాహాలను అడ్డుకోవడం, బాల్య కార్మికులకు విముక్తి కలిగిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వన్ స్టాప్ సెంటర్ అడ్మిన్ చందు రాణి మాట్లాడుతూ బాలికలు గూడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కలిగి ఉండాలని, బాల్యవివాహాల ను వ్యతిరేకించాలని రక్షణ కోసం1098 నంబర్ ను, ఆడపిల్లల రక్షణ కోసం ప్రభుత్వం శక్తి టీములను ఏర్పాటు చేసిందని 112 నంబరుకు ఫోన్ చేస్తే తక్షణమే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి డా సుబ్రమణ్యం, జిల్లా ప్రొబేషన్ అధికారి లక్ష్మీపతి, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రజనీకుమారి, రియల్ సంస్థ ప్రతినిధులు, రాధారాణి, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఓఆర్ఐని వీసీ సందర్శన



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీ యూలో ప్రతిష్ఠాత్మకమైన ప్రాచీన తాళపత్ర గ్రంథాలయాన్ని (ఓఆర్ఐ) శనివారం నూతన వీసీ తాతా నర్సింగరావు సందర్శించారు. గతంలో వెబ్ సైట్ లో చూసిన తాళపత్ర గ్రంథాలను నేరుగా ఆయన చూసి ఆశ్చర్యపోయారు. సంస్థ సంచాలకులు ఆచార్య పీసీ వెంకటేశ్వర్లును అడిగి వివరాలు తెలుసుకున్నారు. పరిరక్షణకు తీసుకుంటున్న శాస్త్రీయ విధానాలను చూసి అభినందించారు. ఇంత పెద్ద స్థాయిలో ప్రాచీన సాహిత్యం భద్రంగా యస్వీయూ సంరక్షించడం విశ్వవిద్యాలయానికి గర్వకారణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్, చంద్రశేఖర్, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ పాకనాటి హరికృష్ణ, సిద్ధయ్య, బాషా, నాగరాజు, శోభన్ బాబు, విశ్వనాధ్ రెడ్డి, పరిశోధకులు సంతోష్, సోమలింగడు, శోభన్ పాల్గొన్నారు.

# హోం మంత్రి అనితకు సన్మానం



**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** రాష్ట్ర హోం మంత్రి అనిత కార్వేటినగరం కృష్ణాపురం చెందిన పారిశ్రామిక వేత్త మాదిరాజు మురళి కృష్ణరాజు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి తో మాట్లాడుతూ మండల అభివృద్ధి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ కూడా సన్మానించారు.

# ఘనంగా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు



**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** రొంపిచెర్లలో పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమన్ని రొంపిచెర్ల మండల అధ్యక్షులు చిచ్చిలి పురుషోత్తం రెడ్డి,జడ్పీటిసి చిచ్చిలి రెడ్డీశ్వర్ రెడ్డి, వైయస్సార్సీపి మండల కన్వీనర్ కరీముల్లా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఎమ్మెల్యే పెద్దిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు ప్రజలకు కేకులు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భారత్ గ్యాస్ వినియోగదారులు ఈకేవైసీ బయోమెట్రిక్ చేసుకోవాలి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం మోడ్రన్ భారత్ గ్యాస్ వినియోగదారులు ప్రతి ఒక్కరు ఈ కేవైసీ బయోమెట్రిక్ చేసుకోవలసిందిగా శ్రీకాళహస్తి మోడ్రన్ గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ భారత్ గ్యాస్ వినియోగదారులు ఈ కేవైసీ బయోమెట్రిక్ క్ చేసుకోవాలన్నారు. ఈకేవైసీ చేయకుంటే గ్యాస్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. భారత్ గ్యాస్ వినియోగదారులు అందరూ తప్పకుండా ఈ కేవైసీ చేసుకొని సహకారం అందించాలని కోరారు. ఈ కేవైసీ చివరి గడువు ఈ నెల అక్టోబర్ 31, 2025 వరకు మాత్రమే అని తెలిపారు. పూర్తి వివరాలకు మెడ్రన్ గ్యాస్ ఏజెన్సీ భారత్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ మున్సిపల్ ఆఫీస్ పక్కన పిచ్చా టూర్ రోడ్డు శ్రీకాళహస్తి వారిని సంప్రదించాలని కోరారు. 08578-222214 , 221743, 222614.

# సైనిక్ ఎంట్రెన్స్ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ స్థాయి ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ 2028-27 విద్యాసంవత్సరానికి సంబంధించి 6వ, 9వ తరగతులలో ప్రవేశాలకు దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైందని విశ్వం పోటీ పరీక్షల సమాచార కేంద్రం డైరెక్టర్ డాక్టర్ ఎన్.విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. ఏప్రిల్ ఒకటి 2014 నుంచి 2016 మధ్య జన్మించిన విద్యార్థులు 6వ తరగతి ప్రవేశాలకు, 9వ తరగతిలో ప్రవేశాల కోసం 2011 ఏప్రిల్ ఒకట నుంచి 2013 మార్చి ఒకట మధ్య జన్మించిన విద్యార్థులు అర్హులని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 31లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్ష విధానం, నమూనా ప్రశ్నలు, మాక్ టెస్టులు, కోచింగ్ తో పాటు మరిన్ని వివరాలకు తిరుపతి వరదరాజనగర్ లోని విశ్వం సైనిక్ నవోదయ పోటీ పరీక్షల కేంద్రం నందు లేదా 8688888802, 9399976999 నంబర్ల నందు సంప్రదించాలని కోరారు.

# అథ్లెటిక్ డివిజన్ లెవెల్ మీట్‌లో రాజుపల్లి విద్యార్థుల ప్రతిభ



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** డివిజనల్ స్థాయి అథ్లెటిక్ పోటీలు అన్నమయ్య జిల్లా సదుం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగాయి. ఈ పోటీల్లో పెద్దపంజాణి మండలం రాజుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జనార్దన్ రెడ్డి తెలిపారు. అండర్14 బాలుర విభాగం 600 మీటర్ల పరుగు పందెంలో చరణ్ ప్రథమ స్థానం, షాట్ పుట్ ఈవెంట్ లో చరణ్ ప్రథమ స్థానం, రంజిత్ తృతీయ స్థానం, డిస్కస్ త్రో ఈవెంట్లో ముఖేష్ ప్రథమ స్థానం, చరణ్ ద్వితీయ స్థానం, హైజంప్ ఈవెంట్లో చరణ్ ప్రథమ స్థానం, వంద మీటర్ల పరుగు పందెంలో చరణ్ తృతీయ స్థానం సాధించారన్నారు. గెలుపొందిన విద్యార్థులను పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

# చెకుముకి పోటీలు విజయవంతం చేయండి

- జెవివి జిల్లా అధ్యక్షుల వెంకటరమణ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** జన విజ్ఞాన వేదిక తిరుపతి జిల్లా కార్యవర్గం సమావేశం శనివారం శ్రీకాళహస్తి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగింది. జెవివి జిల్లా అధ్యక్షులు వెంకట రమణ హాజరయ్యారు. ఈ సమావేశంలో పాఠశాల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ 18 వ తేది మండల పట్టణ స్థాయిలో చెకుముకి టాలెంట్ టెస్ట్ నవంబర్ ఒకటో తేదీన జిల్లా స్థాయిలో నవంబర్ 23 వతేది రాష్ట్ర స్థాయిలో డిసెంబర్ 12,13,14 తేదీలలో నిర్వహిస్తారన్నారు. జిల్లాలో ప్రభుత్వ ప్రైవేట్ రెసిడెన్షియల్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కమిషనర్ ఉత్తర్వులు ప్రకారం 8,9,10 తరగతి విద్యార్థులకు చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించడానికి పాఠశాల స్థాయిలో తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. పాఠశాల స్థాయి లో చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించి ఎనిమిది తొమ్మిది పది తరగతులలో ఫస్ట్ సెకండ్ థర్డ్ వచ్చినటువంటి విద్యార్థులను మండల స్థాయి నిర్వహించు చెకుముకి టాలెంట్ టెస్ట్‌కు పంపాలని తెలిపారు. ఈ సమావేశంలో మండల స్థాయి కమిటీలు డివిజన్ స్థాయి కమిటీలు యూత్ కమిటీలు ఏఐపిఎస్ఎన్ యూత్ సమ్మేట్ 2025 నిర్వహణ గురించి తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి రెడ్డప్ప ,ఉపాధ్యక్షులు చెంచయ్య చెంగయ్య, రఫీ, కోబాకు సుబ్రహ్మణ్యం, రామ్మూర్తి, డి సుబ్రహ్మణ్యం, చంద్ర రావు, సుబ్బరామయ్య, మణి, ఊహ సంపత్, జయ చంద్ర , కుప్ప స్వామి, గూడూరు సూలూరుపేట మండలాలకు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రకృతి సేద్యానికి ప్రభుత్వం ప్రోత్సాహం



**కుప్పం, మేజర్‌న్యూస్ :** శాంతిపురం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా రైతులు, అధికారులు సమీక్షా సమావేశం నిర్వహించారు. మండల పరిధిలో ప్రస్తుతం ప్రకృతి సేద్యం చేస్తున్న 386 మంది రైతుల సంఖ్యను వచ్చే నెలలో రెండింతలు పెంచాలని నిర్ణయించారు. సమావేశంలో మాట్లాడిన రైతులు, ప్రకృతి సేద్యానికి ప్రభుత్వం అందిస్తున్న సహాయం, అవగాహన కార్యక్రమాలు గ్రామ స్థాయికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకాన్ని తగ్గించి పర్యావరణానికి మేలు చేసే ప్రకృతి సేద్యాన్ని విస్తరించాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. రైతుల సూచనలకు స్పందించిన అధికారులు, ప్రకృతి సేద్యం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. పంట ఉత్పత్తి ఖర్చులు తగ్గి, దిగుబడులు పెరిగేలా పలు శిక్షణ కార్యక్రమాలు, సాంకేతిక సహాయం అందిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్లు హరినాథ్ రెడ్డి, చంద్రకళ, డిపిఎం అమృతవల్లి, ఎపిఎం శ్రీనివాసులు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు. ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించడం ద్వారా రైతుల ఆదాయం పెరిగి, భూసారవంతత కాపాడబడుతుందని పాల్గొన్న వారు పేర్కొన్నారు. ఈ సమావేశం ద్వారా శాంతిపురం మండలంలో ప్రకృతి వ్యవసాయ ఉద్యమానికి కొత్త దిశ లభించిందని అందరూ అభిప్రాయపడ్డారు.

# ప్రకృతిని కాపాడండి పర్యావరణాన్ని రక్షించండి



**గుడిపాల, మేజర్‌న్యూస్:** చెన్నై ,బెంగుళూరు ఎక్స్‌ప్రెస్ హైవే ఫేస్ ప్యాకేజ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటు కార్యక్రమం ప్రత్యేక క్యాంపు 5.0 కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి అజయ్ కుమార్ కే మారియా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలన్నారు. చెన్నై, బెంగుళూరు ఎక్స్‌ప్రెస్ హైవే మోపత్రి కనికాపురం దగ్గర ప్రత్యేక క్యాంపులో భాగంగా మొక్కలు నాటు కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయన మాట్లాడుతూ చెట్లు ప్రకృతి ప్రసాదించిన అమూల్యమైన వరమన్నారు. చెట్ల వలన స్వచ్ఛమైన గాలి, నీరు ఆహారం, ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చు అన్నారు. చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ సంసూ ల హైక్యు మాట్లాడుతూ చెట్టు పర్యావరణాన్ని రక్షిస్తుందన్నారు. భూమిపై చెట్ల వలన పచ్చని వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో భాగంగా సివిఆర్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ రమేష్ చంద్ర చటాయి. ఇన్చార్జి బోలేందర్ సింగ్. అడిషనల్ జనరల్ మేనేజర్ ముఖేష్ కుమార్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అర్జున్, వ్యాయామ ఉపాధ్యాయులు రవి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, మాంటికార్లో లిమిటెడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మ నిర్భర్ కార్యశాల కార్యక్రమంలో బిజెపి నాయకులు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ట్రావెలర్స్ బంగళాలో శనివారం పట్టణ బీజేపీ అధ్యక్షులు యం జగదీష్ రాజు ఆధ్వర్యంలో ఆత్మ నిర్భర్ కార్యాచరణకు సంబంధించి మండల కార్యశాల నిర్వహించారు. ఈకార్యక్రమంలో జగదీష్ రాజు మాట్లాడుతూ ఇంట్లోనూ, పనిలోనూ ,సమాజంలోనూ కేవలం భారతీయ ఉత్పత్తులనే వాడే విధంగా అందరూ ప్రయత్నం చేయాలని, యువతకు పిల్లలకు స్వదేశీ యొక్క ప్రాముఖ్యత తెలిసేలా కార్యాచరణ చెయ్యమని ప్రతి ఇంటా స్వదేశీ ఇంటింటా స్వదేశీ అనే నినాదంతో అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మల్లికా రాణి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పెద్దమటం బాబు ,సీనియర్ నాయకులు అరవ పల్లి వెంకటరెడ్డి, చంద్ర రాజు, మణి మొదలియార్, నాగరాజు, రమేష్, ఉమా శంకర్, నరేంద్ర రెడ్డి, రెడ్డి కుమార్ రాజు , శ్రీనివాసులు, జంగాల ఉమా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# శివాలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పురపాలక సంఘంలోని బ్రాహ్మణ విధిలో వెలసి ఉన్న శ్రీ ' శీతారాముల దేవస్థానం నందు నిర్మిస్తున్న శివాలయ నిర్మాణం చేపట్టారు. నిర్మాణ పనులకు తమ వంతుగా ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ కారంచేటి మల్లికార్జునరావు, సుమతీ , దంపతులు శనివారం లక్ష రూపాయల నదగదు ను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అంతే కాకుండా పట్టణములో నూతనంగా నిర్మిస్తున్న శివాలయానికి భక్తులు , తమకు తోచన విరాళాలను అందిస్తున్నారని అన్నారు, విరాళాల ఇవ్వడానికి ముందుకు వస్తున్న విరాళ దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పాలిటెక్నిక్ కళాశాలలో ఘనంగా ఎన్ఎస్ఎస్ దినోత్సవం




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం ఎన్ఎస్ఎస్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు చైర్మన్ దేవసహాయం ముఖ్య అతిధిగా హాజరై విద్యార్థులకు ంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సమాజా సేవలో భాగస్వామ్యులు కావాలని, అదే దేశానికి ప్రధాన సేవని కొనియాడారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో చేసిన సేవలు ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీయూ ఎన్ఎస్ఎస్ ఇంచార్జి దామోదరం, పిల్లారిపట్టు విభాగాధిపతి డాక్టర్ ఎస్వీ గౌరీశంకర్, ప్రిన్సిపల్ డాక్టర్ వై ధ్వారకనాథరెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్ రాజమోహన్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్‌పై అవగాహన



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్పై స్థానిక పంచాయతీ కార్యాల ఆవరణలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0 లో ధరలను గురించి వివరించారు ఈ సందర్భంగా జీఎస్టీ ప్రత్యేక అధికారి సురేష్ ప్రసంగిస్తూ ప్రభుత్వం ప్రకటించిన జీఎస్టీ 2.0 వల్ల సామాన్యులకు లాభదాయక మన్నారు నిత్యవసర సరుకుల నుంచి ఎలక్ట్రానిక్ ఎలక్ట్రికల్స్ వంటి వస్తువులు మందులు వంటివి నూతనంగా ప్రవేశపెట్టిన జిఎస్టి 2.0 ద్వారా తగ్గింపు ధరలకు విక్రయిస్తున్నట్లు వివరించారు అదేవిధంగా ఎండి ఎలక్ట్రానిక్స్ ఆధ్వర్యంలో స్టాల్స్ ను ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ, పంచాయతీ కార్యదర్శి నాగరత్నమ్మ, సెల్వి, జగన్నాథం, డ్వాక్రా సంఘ సంఘమిత్రాలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వన వేణుగోపాలస్వామికి క్షీరాభిషేకం



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని దేవర గుడిపల్లి-ఆడారెడ్డిపల్లి గ్రామ సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాల స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. స్వామి వారికి శనివారం. పాలాభిషేకంతో పాటు అభిషేక పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. భక్తులు అభిషేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. కార్యనిర్వహకులు శివకుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది.

## గుండ్లూరు సుబ్రహ్మణ్యంకు దక్షిణ భారతదేశ బంగారు నంది అవార్డు




**తిరుపతి సిటీ, మేజర్ న్యూస్:** తిరుపతికి చెందిన ఆర్టీసీ ఉద్యోగి గుండ్లూరు సుబ్రహ్మణ్యం దక్షిణ భారతదేశ బంగారు నంది అవార్డును అందుకున్నారు.ఈ మేరకు శుక్రవారం హైదరాబాదులోని మ్యాక్స్ గ్లోబల్ ఫౌండేషన్ అధినేత చైర్మన్ దినేష్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ,నందమూరి తారక రామారావు కళామందిరంలో సన్మానసభ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్,మధుసూదనాచారి,వెన్నెల గద్దర్,ఉద్యమ వీరుల చేతుల మీదుగా సుబ్రహ్మణ్యంకు దక్షిణ భారతదేశ బంగారు నంది అవార్డు-2025 అందజేశారు.సమాజంపై జానపద కవితలు,పలు రచనలు చేసిన సుబ్రమణ్యం ప్రతిభను గుర్తించిన ఫౌండేషన్ వారు ఈయనకు అవార్డును ప్రకటించి శాలువాతో ఘనంగా సత్కరించారు.

## ఎస్వీయూ విసికి విద్యాసంస్థలు సన్మానం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ నూతన వైస్ చాన్సలర్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ తాత నర్సింగరావును పలు విద్యాసంస్థల యాజమాన్యం సన్మానించారు. ఈ మేరకు శనివారం విసిని ఆయన చాంబర్లో గెట్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ తమ్మినేని వెంకటేశ్వర్లు, విశ్వం విద్యాసంస్థలు చైర్మన్ డాక్టర్ ఎన్.విశ్వనాథరెడ్డి, విజయం విద్యాసంస్థల చైర్మన్ రేజోమూర్తి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. 75 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన విశ్వవిద్యాలయాన్ని మరింత ఉన్న స్థాయికి తీసుకెళ్ళేందుకు కృషి చేయాలని కోరారు. విసీని సన్మానించిన వారిలో ఎస్వీయూ సిడిసి డీన్ ఆచార్య సీఎన్ రాయుడు, పలువురు ఆచార్యులు ఉన్నారు.

## ముక్కంటి సేవలో ముంబై హైకోర్టు జడ్జి



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్ :** ముంబై హైకోర్టు జడ్జి జస్టిస్ అద్వైత్ సేత్నా శనివారం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ దక్షిణ గోపురం వద్దకు చేరుకున్న ఆమెకు ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆమె స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. మృత్యుంజయ మండపం వద్ద వేద పండితుల ఆశీర్వచనం అందజేశారు. కార్యక్రమంలో ఏఈవో మోహన్, ఆలయ ఇన్స్పెక్టర్ సుదర్శన్, ఏపీఆర్ఓ రవి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రవాణా చేస్తున్న ఎర్ర చందనం స్వాధీనం, నిందితుల అరెస్ట్

### - ఫారెస్ట్ అధికారి లోకేష్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి, ఏర్పేడు మండలం సదాశివ పాలకోన ప్రాంతంలో అటవీశాఖ అధికారులు భారీ ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. ఎర్రచందనం విలువ మొత్తం 435 కిలోలు బరువున్న 51 ఎర్రచందనం దుంగలు వీటి విలువ రూ.11 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి అటవీశాఖాధికారి లోకేష్ మాట్లాడుతూ సదాశివపాలకోన ప్రాంతంలో ఎర్రచందనం స్మగ్లర్లు ఉన్నారని గోప్య సమాచారం అందడంతో తిరుపతి అటవీశాఖ, ట్రాన్స్పోర్ట్ సిబ్బందితో కలిసి దాడి చేయడం జరిగింది. మమ్మల్ని గమనించిన ఎర్ర చందనం స్మగ్లర్లు అడవిలోకి పారిపోయారని అక్కడ వదిలి పెట్టిన 51 దుంగలను స్వాధీనం చేసుకున్నాము అని తెలిపారు. మరికొన్ని చెట్లు నరికివేయబడినట్లు గుర్తించాం. వాటిని కూడా స్వాధీనం చేసుకునే చర్యలు తీసుకుంటున్నాం అని తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిసర అడవులల్లో ఎర్రచందనం సంపద అధికంగా ఉందని, వాటిని సంరక్షించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. అడవుల్లో బెస్ క్యాంపులు ఏర్పాటు చేసి నిఘా పెంచుతున్నాం, తమిళనాడు నుంచి స్మగ్లర్లు రావడము వారికి స్థానికంగా కొందరు సమాచారం అందిస్తున్నట్లు తేలింది. వారి వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు. వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను నియమించాం అని తెలిపారు.

## నీవా నది వరద బాధితులకు అండగా టిడిపి నాయకులు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఇటీవల చిత్తూరు నగరంలో కురిసిన అతి భారీ వర్షాల కారణంగా చిత్తూరు నీవా నది ఒడ్డున ఉన్న



వీరభద్ర కాలనీ పరివాహక ప్రాంతం ముంపుకు గురైంది, ఇందులో భాగంగా చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ సూచనలు మేరకు శనివారం చిత్తూరు పట్టణ తెదేపా నాయకులు వీరభద్ర కాలనీ వాసులకు ఇంటింటికి వెళ్లి మధ్యాహ్న భోజనం అందించారు. వారికి అండగా తామున్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర తెదేపా అధ్యక్షుడు నరేష్, ప్రధాన కార్యదర్శి పచ్చయ్యప్ప, ఉపాధ్యక్షులు వరలక్ష్మీ, మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీ వెంకటేష్ యాదవ్, ఉపాధ్యక్షులు అనురాధ, మహిళా అధ్యక్షురాలు నళిని, కార్యదర్శి సబిత, క్లస్టర్ ఇన్చార్జి భువనేశ్వరి, నాయకులు ఉదయ్, గోపాల్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శనీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని రాయల చెరువు పంచాయతీ చాయాపురంలో వెలిసి ఉన్న శ్రీ ఛాయామార్తాండ శ్రీ శనీశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శనివారం సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారిని ప్రాతః కాలంలో సుప్రభాతం సేవతో మేల్కొల్పారు. అనంతరం ఉదయం ఏడు గంటలకు స్వామివారికి అత్యంత ప్రీతికరమైన తైలాభిషేకం చేశారు. తదుపరి పాలు పెరుగు నెయ్యి పంచామృతం సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకం చేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయ ధర్మాధికారి ఉంగరాల సుబ్రహ్మణ్యం శర్మ శాస్త్రృత్తంగా శని నివారణ, శాంతి హోమం, గణపతి హోమం, నవగ్రహ శాంతి నివారణ హోమం చేయించారు. ఆలయ ప్రాంగణంలో వెలసి ఉన్న అభయ హస్త ఆంజనేయస్వామికి తమలపాకలతో ప్రత్యేక పూజలు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులచే గోపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శని ప్రభావం కలిగి ఉన్న భక్తులు అష్టమ శని, అర్ధాష్టమ శని, ఏనాటి శని, శాంతి హోమం, నవగ్రహ దోష నివారణ హోమం, గణపతి హోమం, చండీ హోమం వారి వారి గ్రహ స్థితులను అనుసరించి ప్రతి శనివారం ప్రత్యేక పూజలు చేస్తామని తెలిపారు. అనంతరం వచ్చిన భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. అన్నదాన వితరణ చేశారు.

## పట్టణంలో కబడ్డీ పోటీలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ లో అండర్ 14 17 బాల బాలికలు కబడ్డీ జిల్లా స్థాయి పోటీలకు డివిజన్ స్థాయి ఎంపిక పోటీలు జరిగాయి, ఈ పోటీలు తిరుపతి జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ పి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో జరిగినది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే సతీమణి రిషిత రెడ్డి. బిజెపి స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కోలా ఆనంద్, పట్టణ అధ్యక్షులు విజయకుమార్ , పిఈటి పీడీలు తదితరులు పాల్గొన్నారు.

## హెూం మంత్రికి స్వాగతం పలికిన ఎస్పీ



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** వెదురుకుప్పం మండలంలోని దేవళం పేటకు విచ్చేసిన రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితకు జిల్లా ఎస్పీ తుషార్ డూ డి స్వాగతం పలికారు అక్టోబర్ మూడున దేవళం పేటలో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన ఘటనను శనివారం పరిశీలించడానికి విచ్చేసిన రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితను జిల్లా ఎస్పీమర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేతో స్వాగతం పలికారు.

## ఆడపిల్లను ఆస్తిగా భావించండి



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** ఆడపిల్లలను ఆస్తిగా భావించి భావించి గౌరవించాలని అంగన్వాడి సూపర్వైజర్ శనివారం కుప్పం బాదూరు బిసి బాలిక వసతి గృహంలో బాలిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలను బాగా చదివించి ఉన్నత స్థాయిలో ఉంచాలన్నారు మహిళలు గౌరవించే కుటుంబం ఆర్థికంగా అన్ని విధాల అభివృద్ధి పథంలో ఉంటుందని తెలిపారు బాలికలు వ్యక్తిగత శుభ్రత గురించి వివరించారు బాల్య వివాహాలు సర్టరిత నేరమన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మాలతి, రేణుక, శాంతి, బంగారమ్మ కార్యకర్తలు సిబ్బంది పిల్లలు బాలింతలు పాల్గొన్నారు.

## సీఎం సూర్య ఘర్ సోలార్ ప్యానల్ సద్వియోగంచేసుకోండి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనలు మేరకు పీఎం సూర్య ఘర్ రేణిగుంట మండలంలో మొదటి లబ్దిదారునికి సోలార్ ప్యానల్ అమర్చడం జరిగింది. ప్రజలందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా తెలియజేశారు.



# కలిగిరి కొండపై పోటెత్తిన భక్తజనం

**కోటి గోవింద నామస్మరణల కార్యక్రమాన్ని తిలకించిన భక్తులు**

**ప్రత్యేకాలంకరణలో శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి**

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని కలిగిరి కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత కలిగిరి వెంకటేశ్వర స్వామి ఆయనకి నాలుగో శనివారంలో భాగంగా కొండపై భక్తులతో పోటెత్తారు. దీనికి తోడు కలిగిరి కొండపై సుప్రభాత సేవ నుండి స్వామి వారి భక్తులు భక్తి శ్రద్ధలతో కోటిగోవింద నామ స్మరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఉదయం నుండి ఆలయంలో శ్రీదేవి భూదేవిసమేత కలిగిరి వెంకటేశ్వర స్వామికి తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో ప్రత్యేక అర్చనలు అభిషేకాలను ఘనంగా చేపట్టారు. అనంతరం ఉభయదారులైన చిన్న కలికిరి గ్రామస్తులు మాజీ సర్పంచ్ భాస్కర్ స్వామివారికి ప్రత్యేక అర్చన అభిషేక కార్యక్రమాలు చేపట్టారు. స్వామివారి దర్శనార్ధం కోసం శనివారం పెనుమూరు, పూతలపట్టు, ఐరాల, చిత్తూరు, పాకాల, నేంద్రగుంట, పనభాకం, గ్రామాల నుండి వేలాది మంది భక్తులు వారిని దర్శించుకున్నారు. అనంతరం ఉభయ దారులు అయిన గ్రామస్తులు ఆలయ ప్రాంగణంలో 1500 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆలయ ప్రాంగణంలో కోటి... గోవింద నామస్మరణాల కార్యక్రమాన్ని భక్తుడు తిలకించారు. దీంతో కలిగిరి కొండపై భక్తులతో కిటకిటలాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఆలయఇన్స్పెక్టర్ దిలీప్, ఆలయ విజిలెన్స్ ఇన్‌చార్జ్ దండపాణి, ధర్మేంద్రప్రసాద్ ఆలయ ప్రధాన అర్చకులు వాసుదేవాచార్య శర్మ, స్వామి వారి భక్తులు పాల్గొన్నారు.







# రుయా ఆసుపత్రిలో పాలియేటివ్ కేర్ శిక్షణ కార్యాలయం ప్రారంభం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఎస్‌వి వైద్యకళాశాల, రుయా ఆసుపత్రిలో పాలియేటివ్ కేర్ శిక్షణ కార్యాలయాన్ని ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రవి ప్రభు మాట్లాడుతూ ఈ పాలేటివ్ కేర్ ట్రైనింగ్ సెంటర్‌ను ప్రారంభిస్తూ, క్యాన్సర్ రోగులు యొక్క సహాయకులకు, ఇక్కడ స్పెషలిస్ట్ డాక్టర్ ద్వారా శిక్షణ ఇప్పించి క్యాన్సర్ వ్యాధి గ్రస్తులకు ఏ విధంగా సహాయపడాలి, వారికి శిక్షణ, అవగాహన కల్పించి మారుమూల ప్రాంతాల్లో ఇంటివద్దె క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు చికిత్స అందించే విధానం గురించి పూర్తిగా వివరించబడునని తెలిపారు. ఇందులో ముఖ్యంగా కౌన్సిలింగ్ సైకాలజిస్టు, సోషియాలజిస్టు, ఫిజియోథెరపిస్టు, న్యూట్రిషనిస్ట్ క్యాన్సర్ రోగి సహాయకులకు శిక్షణ ఇవ్వడంలో అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తారని ఆయన తెలిపారు. ఈ యొక్క పెలెటివ్ కేర్ శిక్షణ కార్యాలయాన్ని మొట్టమొదటిసారిగా రుయా ఆసుపత్రి నందు 1976 వైద్య విద్యార్థుల ఓల్డ్ అల్యూమిని బ్యాచ్ తిరుపతి రోటరీ క్లబ్ సహాయంతో దీన్ని ప్రారంభించడం జరిగిందని రుయా సూపరింటెండెంట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మెడికల్‌కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ దగ్గుబాటి శ్రీహరి రావు, తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, రుయా ఆసుపత్రి సూపరి టెండెంట్ డాక్టర్ జె.రాధ, ప్రసూతి వైద్యశాల సూపరిటెండెట్ డాక్టర్ ప్రమీలా, తిరుపతి జిల్లా వైద్యాధి కారి డాక్టర్ బాలకృష్ణ నాయక్, తిరుపతి రోటరీ క్లబ్ సభ్యులు, బిఆర్ శ్రీధర్ డిస్టిక్ గవర్నర్ రోటరీ క్లబ్, ప్రెసిడెంట్ రాజేంద్ర శెట్టి, సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి నాగేంద్ర కుమార్, ఎస్‌వి వైద్య కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ పిఏ చంద్రశేఖరన్, డాక్టర్ టి.భారతి, రోటరీ క్లబ్ సభ్యులు, వైద్యులు, ఎస్‌వి వైద్య కళాశాల పిఆర్ఓ, వీరకిరణ్ పాల్గొన్నారు.



# భక్తి భావాన్ని పెంచుతున్న నగర సంకీర్తన

**తిరుపతి, మేజర్‌న్యూస్:** శ్రీవారు కొలువైన ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం అడుగడుగునా భక్తి భావం పెంపొందించాలన్న సంకల్పంతో స్థానిక భజన మండలి కళాకారులు శ్రీవారికి ఎంతో ఇష్టమైన ప్రతి శనివారం రోజున నగరసంకీర్తన చేస్తున్నారు. ఇందులో భాగంగా వంద మందికి పైగా భజన మండలి కళాకారులు శనివారం ఉదయం ఐదు గంటలకి సాంప్రదాయ వస్త్రాలతో నుదుటిపైన గోవిందనామాలతో గోవిందరాజస్వామి ఆలయం వద్దకు చేరుకుంటున్నారు. అక్కడి నుంచి మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ తిరు వీధులలో నగర సంకీర్తన చేస్తు నగరంలో ఆధ్యాత్మిక శోభను తీసుకువస్తున్నారు. వీరి భక్తి భావానికి అటు భక్తులు ఇటు స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. స్వచ్ఛందంగా నగర సంకీర్తనలో పాల్గొని పరవశించిపోతున్నారు. ఈ కార్యక్రమంలో నగర సంకీర్తన మండలి సభ్యులు గుండాల గోపీనాథ్, వాసుదేవ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మేకల గంగయ్య, కొండే చెంగారెడ్డి, మునినాథరెడ్డి, భాస్కరాచారి, మురళి, టి.సుబ్రహ్మణ్యం, అన్నూరు మునిరత్న మాచారి, మధు, పద్మావతి, సిద్ధమ్మ, అరుణ, జయమ్మ, పార్వతి, మునేంద్ర రెడ్డి, కోటి ముని కృష్ణారెడ్డి, రెడ్డి మల్లారపు, మణికంఠ, వాసు, అత్తూరు నాగేశ్వరరెడ్డి, బాబు, కల్పన, యశస్విని, విగ్రహాల కళ్యాణి, పార్వతి పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# ఇద్దరు అంతర్ రాష్ట్ర ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్ట్

**రూ.8కోట్ల విలువ గల 10 టన్నుల ఎర్రచందనం స్వాధీనం**

**అంతర్ రాష్ట్ర ఎర్రచందన అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ (ఆర్ఎస్ఏఎస్‌టియప్)**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** అంతర్ రాష్ట్ర ఎర్రచందన అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ (ఆర్ఎస్ఏఎస్‌టిఎప్) పోలీసులు న్యూ ఢిల్లీలో నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్లో అంతర్రాష్ట్ర ఎర్రచందన స్మగ్లర్ల ముఠాలోని ఇద్దరు ప్రధాన నిందితులను అరెస్టు చేసి, సుమారు 356 ఎర్రచందనం దుంగలు (మొత్తం 9,576 కిలోలు), దాదాపు రూ.8 కోట్ల విలువైన ఎర్రచందనం స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్ సంబంధించి తిరుపతిలోని టాస్క్ ఫోర్స్ కార్యాలయ ఆవరణంలో శనివారం జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ ఈ ఆపరేషన్‌ను టాస్క్‌ఫోర్స్‌హెడ్ తిరుపతి ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, పర్యవేక్షణలో నిర్వహించారని రెడ్ శాండర్స్ టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్ నేతృత్వంలో టాస్క్ ఫోర్స్ బృందం కడప జిల్లా ఖాజీపేట మండలంలోని పత్తూరు ప్రాంతంలో తమిళనాడు రాష్ట్రానికి చెందిన రాజకుమార్ విచారణలో మరి కొంతమంది నిందితులు ఢిల్లీ ప్రాంతంలో ఉన్నట్లు సమాచారం అందడంతో ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. దీని ప్రకారం టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్ వారి నేతృత్వంలో ఇన్స్పెక్టర్ షేక్ ఖాదర్ బాష నేతృత్వంలో ప్రత్యేక బృందం ఢిల్లీకి పంపబడింది. ఆ బృందం స్థానిక ఢిల్లీ పోలీసులు ఫారెస్ట్ అధికారుల సహకారంతో సౌత్ ఈస్ట్ ఢిల్లీ తుఘకాబాద్ ప్రాంతంలో దాడులు నిర్వహించారు. ఈ దాడులలో ప్రధాన నిందితుడు మొహమ్మద్ ఇర్ఫాన్‌ను 06.10.2025న అరెస్ట్ చేసి, అతని ఇచ్చిన సమాచారంతో తుమ్లకాబాద్, కుయన్ మొహల్లా ప్రాంతంలోని గోదాం నంబరు 366పై దాడి చేసి, అతనికి సహకరించిన అమిత్ సంపత్ పవార్‌ను కూడా ఆరెస్ట్ చేశారు. గోదాంలో అక్రమంగా దాచిన 356 ఎర్ర చందనం దుంగలు (9.576టన్నులు) స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితులను స్థానిక ఢిల్లీ కోర్టులో హాజరుపరచి, ట్రాన్సిట్‌వారెంట్‌పై తిరుపతికి తీసుకువచ్చారు.




**అరెస్ట్ అయిన నిందితుల వివరాలు....** మొహ మ్మద్ ఇర్ఫాన్, వయసు 36సం. తండ్రి: నూర్ మొహమ్మద్, తాప్రీ మొహల్లా, మహాదీపూర్ రోడ్, తహసీల్ ఉజ్జయిని, జిల్లా ఉజ్జయిని, మధ్యప్రదేశ్ టోలిచౌకి, హకీంపేట్, హైదరాబాద్, అమిత్ సంపత్ పవార్ (38) తండ్రి సంపత్ తుకారాం పవార్ డోర్ నెంబర్ 1/ 26 రూమ్ నెంబర్ 8 సెక్టర్ 21 తూర్బ, ఐసిఎల్ కరాడ్ తహసీల్ సతార జిల్లా, మహారాష్ట్ర,

**స్వాధీనం చేసుకున్న సొత్తు వివరాలు**

9,576 కిలోల బరువు గల 356 ఎర్ర చందనం దుంగల స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.8కోట్లు అని అధికారులు తెలిపారు. ఈ కేసులో సంబంధం ఉన్న ప్రధాన స్మగర్లను గుర్తించి అరెస్టు చేయడానికి దర్యాప్తు కొనసాగుతోంది. అవసరమైతే నిందితులపై పిడియాక్ట్ కూడా ప్రయోగించడం జరుగుతుంది. ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించిన టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్, డీఎస్పీలు వి.శ్రీనివాసరెడ్డి, ఎండి.షరీఫ్, ఇన్స్పెక్టర్ షేక్ ఖాదర్ బాష, ఎస్ఐఐ రఫీ, ఆర్ఎస్ఐ మురళీధర్ రెడ్డి, పీసీలు వంశీ కృష్ణ, షేక్ బిలాల్, చిన్న కృష్ణయ్యలను టాస్క్ ఫోర్స్ హెడ్ తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు అభినందించి రివార్డులు అందజేశారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.
పూతలపట్టు నియోజకవర్గం :
1.పూతలపట్టు 2.యాదమరి
కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.
పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి
గంగాధర నెల్లూరు నియోజకవర్గం :
1.గంగాధర నెల్లూరు
సూళ్లూరుపేట నియోజకవర్గం :
1.నాయుడుపేట
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116



## ఘనంగా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి జన్మదిన వేడుకలు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఎమ్మార్వో ఆఫీస్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర పాత బస్టాండ్ లోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం దగ్గర పలమనేర్ రోడ్ లోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం దగ్గర వైఎస్ఆర్ సీపీ నాయకులు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన సందర్భంగా భారీ కేక్ ని కట్ చేసి అందరికీ పంచిపెట్టి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించిన మా పెద్దాయన శ్రీ కలియుగ వెంకటేశ్వర స్వామి వారి కృపా కటాక్షాలతో నిండు నూరేళ్లు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో జీవించాలని మనసారా కోరుకుంటూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీ రెడ్డెప్ప, వైఎస్ఆర్సిపి నాయకులు అనిషా రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, ఎంపీపీ భాస్కర్ రెడ్డి,కొండవీటి నాగభూషణం, చెంగారెడ్డి, మున్సిపల్ చైర్మన్ అలీమ్ బాషా,ఫకృద్దీన్ షరీఫ్ రాజేష్, సూరి, హేమంత్, కౌన్సిలర్ లు అమ్ము,రమణ కొండ సముద్రం సుబ్రహ్మణ్యం మాజీ ఏఎంసి చైర్మన్ అమర్నాథ్ రెడ్డి పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేణుగోపాలస్వామి ఆలయ వద్ద అన్నదానం

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** రాష్ట్ర మాజీ మంత్రి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎంపీపీ లతా బాలాజీ ఆధ్వర్యంలో కార్వేటి నగరంలోని వేణుగోపాలస్వామికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో భక్తులకు సుమారు 500 మందికి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ రామచంద్ర రెడ్డి రాజకీయాల్లో ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలిచిన వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల నాయకులు పాల్గొన్నారు.



## నేడు జిల్లా విద్యా శిక్షణ సంస్థ డైట్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**కార్వేటినగరం (మేజర్ న్యూస్) :** కార్వేటి నగరంలో ఉన్న జిల్లా విద్యా శిక్షణ సంస్థ నందు 1990 లో ఉపాధ్యాయ శిక్షణ పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల అపూర్వ సమావేశం ఆదివారం ఉదయం 9 గంటలకు డైట్ కార్వేటి నగరం నందు నిర్వహించబడును.నిర్వాహకులు తెలిపారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరంలో ఉన్న రాస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పల్లిపట్టు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లోకనాథం సెక్రెటరీ పార్తీవ్ చెట్టి, మరియు డిస్టిక్ చైర్ పర్సన్స్ లలిత కుమార్, విజయ్ కుమార్, ఈశ్వర్ ప్రసాద్, గురుమూర్తి ,అయ్యప్ప, హేమాద్రి ,వీరు వృద్ధాశ్రమం నందు అన్నదానం పండ్లు స్వీట్ ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా పుత్తూరు మాత్ర ఫార్మసీ నుండి నవీన్ నాగార్జున బి.పి ఆపరేటర్ మరియు టెంపరేచర్, షుగర్ టెస్ట్ కిట్ ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో కార్వేటినగరం నుండి బిజెపి నాయకులు యువరాజు వృద్ధులు సూపర్వైజర్ ప్రకాష్ వృద్ధులు పాల్గొన్నారు.



# తెలుగువారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే సహించం

-రాజకీయ విశ్లేషకుడు తురగ శ్రీరామ్




**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్ :** తమిళనాడు రాష్ట్రంలోని తిరువన్నామలై (అరుణాచలం) లో వరుసగా తెలుగు వారిపై దాడులు, హత్యలు, అత్యాచారాలు అక్కడి తమిళులు చేస్తున్నారు.తెలుగువారి ఆత్మగౌరవం దెబ్బతీస్తే..తాము ఏమాత్రం సహించబోమని ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు తురగ శ్రీరామ్ స్పష్టం చేశారు.శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలుగువారి ఆత్మగౌరవం కాపాడటానికి స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారు.తెలుగు రాష్ట్రం కోసం, తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టడానికి పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం చేసిన చరిత్ర ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానిదన్నారు.అలాంటి తెలుగువారు అరుణాచలంలో ఉండకూడదు,అక్కడ తెలుగు భాషలో బోర్డులు కూడా ఉండకూడదని తొలగించడం,తెలుగు వారిపై దాడులు చేయడం హేయమన్నారు.గిరి ప్రదక్షణ చేస్తున్న తెలంగాణ ప్రాంతానికి చెందిన తెలుగువారిపై దాడులు చేయడం, వారం క్రితం ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఒక మహిళపై సాక్షాత్తు ఇద్దరు పోలీసులు అత్యాచారం చేయడం దుర్మార్గమన్నారు.తమిళనాడు ఆర్టీసీ బస్సుల బోర్డులపై అరుణాచలం అని తెలుగులో ఉండకూడదని, అలా ఉన్నందుకు ఒక బస్సు కండక్టర్ను అక్కడి కలెక్టర్ విధుల నుంచి బహిష్కరించారు.వారి భాషపై వారికి అభిమానం ఉండవచ్చు.కానీ ఇతర భాషలపై అంత ద్వేషం అవసరం లేదన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతికి దేశం నలుమూలల నుండి నిత్యం లక్షలాదిమంది భక్తులు వస్తుంటారు.అందులో అధిక సంఖ్యలో తమిళనాడు వాసులు వస్తుంటారు. ఈరోజు వరకు తమిళనాడు వాసులపై ఎక్కడైనా దాడి జరిగిందా అని ప్రశ్నించారు.తాము కూడా అలా చేయమంటారా? అని తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్, తిరువన్నామలై కలెక్టర్ ను సూటిగా ప్రశ్నించారు.ఈ దాడుల విషయంపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తక్షణం స్పందించి దాడులను నివారించడానికి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ తో చర్చించాలని కోరారు. అరుణాచలంలో తెలుగువారిపై ఇకమీదట దాడులు జరిగితే.. మీరు చేసిందే ఇక్కడ తిరుపతిలో మేము కూడా చేస్తామని హెచ్చరించారు. అనంతరం జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిన మధుబాబు మాట్లాడుతూ..ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన తిరుమల శ్రీవారి ఆలయానికి వచ్చే భక్తుల్లో అధిక శాతం తమిళనాడు వాసులేనని అన్నారు. ముఖ్యంగా పెరటాసి మాసంలో వేలాదిమంది తమిళనాడు భక్తులు వారి స్వగ్రామం నుండి భక్తిశ్రద్ధలతో కాలినడకన తిరుమలకు చేరుకుంటారు.ఏపీలో అడుగుపెట్టినప్పటి నుంచి తిరుపతి వరకు వారికి మంచినీరు, భోజనాలు ఇక్కడివారు ఏర్పాటు చేస్తారు. సమావేశంలో టిడిపి సీనియర్ నాయకుడు ఉప్పలపాటి శ్రీనివాస్ చౌదరి,చంద్ర బోస్, మహేష్,కేఆర్.నాయుడు పాల్గొన్నారు.

## మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి 75వ జన్మదిన వేడుకలు



**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** సమకాలిన రాజకీయాలకు రాష్ట్ర మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదర్శప్రాయుడని రాష్ట్ర వైసీపీ ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి అన్నారు. శనివారం మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి 75వ జన్మదిన వేడుకలను స్థానిక బస్టాండ్లో ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ శ్రీరామ్ భరత్ ,వరుణ్ శెట్టి, పవన్ రాయల్, హరీష్ రాయల్, కళ్యాణ్ భరత్, రామ్ కి ,మంజునాథ, నున్న భాస్కర ల ఆధ్వర్యంలో అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర ముఖ్య కార్యదర్శి పెద్దిరెడ్డి ప్రసంగిస్తూ పుంగనూరు నియోజకవర్గంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అడుగు పెట్టినప్పటి నుంచి అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని గుర్తు చేశారు. సిమెంట్ రోడ్లు గ్రామ గ్రామానికి రహదారులు పేదలకు పక్కా గృహాలు మంచినీటి సమస్య తీర్చే గా అనేక చర్యలు చేసినట్లు ఆయన వివరించారు. అక్రమంగా మిథున్ రెడ్డిని లిక్కర్ కేసులో



ఇరికించారని అయితే ఇటీవల మొలకలచెరువులో నకిలీ మద్యం తయారు చేసే కేంద్రాన్ని పట్టుకోవడం అందరికీ తెలుసు అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని చెడగొట్టే నకిలీ మద్యం తయారు చేస్తున్నప్పటికీ చూసి చూడనట్లు రాష్ట్ర మంత్రి రాంప్రసాద్ రెడ్డి వ్యవహరించడం పట్ల సర్వత్ర నిరసనలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు . నకిలీ మద్యం తయారీదారుల నుంచి ముడుపులు తీసుకున్నట్లుగా అందరిలో అనుమానం ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లో ఇందుకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి మరల వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అదే విధంగా కొలింపల్లి క్రాస్ లో మండల అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదినం సందర్భంగా భారీ కేక్ ను కట్ చేసి అందరికీ పంచబెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు అంజిబాబు, రుక్మిణమ్మ, జంగాలపల్లి రమణ,, కొత్తకోట షఫీ, మిద్దింటి శంకరనారాయణ, నరసింహులు యాదవ్ ,బ్యాంకు రెడ్డప్ప, వెంకటరెడ్డి, శ్రీరాములు, అల్తాఫ్, కృష్ణారెడ్డి, సుబ్రమణ్యం రాజు, పుంగనూరు నియోజకవర్గ ఎస్టీ మహిళా సంఘం అధ్యక్షురాలు అనుప్రియ ,యశోద ,మండలంలోని వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుపతి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా వైవి రమణయ్య

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ తిరుపతి జిల్లా అధ్యక్షులుగా శ్రీకాళహస్తి పట్టణం బాలాజీ స్కూల్ కరస్పాండెంట్ వై.వెంకట రమణయ్య ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు కోమటి విష్ణువర్ధన్ ముదిరాజ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. నెల్లూరు జిల్లా గంగపట్నం చాముండేశ్వరి ఆలయ ఆవరణలో ముదిరాజ్ మహాసభ గౌరవ అధ్యక్షులు కోర్నా వెంకటనారాయణ ఆధ్వర్యంలో జరిగిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో తిరుపతి జిల్లా అధ్యక్షులుగా వైవి రమణయ్య నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా వై వెంకట రమణయ్య ముదిరాజ్ మాట్లాడుతూ.. తనను నమ్మి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకులు రాష్ట్ర అధ్యక్షులకు కోమటి విష్ణువర్ధన్ ముదిరాజ్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అన్ని వర్గాలను సమీకరిస్తూ, రాజకీయాలకు అతీతంగా, నియమ నిబంధనలు పాటిస్తూ, జాతి సమగ్రతకు, సర్వతోముఖాభివృద్ధికి, అహర్నిశలు తన వంతు సహాయ సహకారాన్ని అందిస్తానని తెలిపారు. వెంకట రమణయ్య తిరుపతి జిల్లా అధ్యక్షులుగా నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ, అభినందలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ పెద్దలు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సమస్యలకు తక్షణ స్పందన : ఎక్కడా రాజీ లేని పోరాటం



**– చిత్తూరు అర్బన్ తహసిల్దార్ కులశేఖర్ కృషితో ప్రజలకు న్యాయం**

**చిత్తూరు(అర్బన్), మేజర్‌న్యూస్:** ప్రజల సమస్యలు ఎప్పుడు పరిష్కారం అవుతాయో, ఎవరు వింటారో అన్న అనుమానాలు చాలాకాలం ప్రజల్లో నెలకొన్నాయి. కానీ చిత్తూరు అర్బన్ తహసిల్దార్ కార్యాలయం ఇప్పుడు ఆ అనుమానాలకు ముగింపు పలుకుతోంది. ప్రజల వినతులు ఫైళ్లలో కాకుండా ఫలితాల రూపంలో పరిష్కారం అవుతున్నాయి. దీనికి ప్రధాన కారణం అర్బన్ తహసిల్దార్ కులశేఖర్ కృషి, క్రమశిక్షణ, ప్రజాసేవ పట్ల ఆయనకు ఉన్న అంకితభావమే.

**తహసిల్దార్ కార్యాలయం ప్రజలకు ఆశ్రయం....**

ప్రతిరోజూ తహసిల్దార్ కార్యాలయాన్ని ఆశ్రయించే వందలాది మంది ప్రజలు తమ భూమి వివాదాలు, ధ్రువపత్రాలు, పింఛన్ సమస్యలు, ఆదాయ ధ్రువ పత్రాలు, లేదా పౌరసేవల కోసం వస్తారు. గతంలో "ఆఫీసు చుట్టూ తిరగాల్సిందే" అన్న భావన ఉండేది. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారింది. ప్రజలు క్యూలో నిలబడ్డప్పటికీ వారి సమస్యలకు తక్షణ స్పందన అందుతోంది. ప్రతి వినతిపై కులశేఖర్ స్వయంగా పర్యవేక్షణ చేస్తూ, తక్షణ నిర్ణయాలు తీసుకుంటున్నారు."ప్రజల పని చేయడం నా బాధ్యత మాత్రమే కాదు అది ఒక విధమైన వాగ్దానం" అని తరచూ చెప్పడం, ఆయన పనితీరులో ప్రతిఫలిస్తుంది.

**పిజిఅర్ఎస్ ద్వారా ఫిర్యాదులకు వేగవంతమైన స్పందన....**

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వమే అందించిన ఆధునిక వేదిక (పిజిఅర్ఎస్) ఈ వ్యవస్థ ద్వారా ప్రజలు తమ సమస్యలను ఆన్‌లైన్‌లోనే నమోదు చేస్తారు. చిత్తూరు అర్బన్ తహసిల్దార్ కులశేఖర్ పిజిఅర్ఎస్ లో నమోదైన ప్రతి ఫిర్యాదును స్వయంగా పరిశీలిస్తూ, ఏ ఒక్క వినతి కూడా నిర్లక్ష్యానికి గురి కాకుండా చూసుకుంటున్నారు.గత కొన్ని నెలల్లో పిజిఅర్ఎస్ ద్వారా వచ్చిన వందలాది ఫిర్యాదుల్లో ఎక్కువశాతం 48 గంటల్లోపే పరిష్కరించడం చిత్తూరు తహసిల్దార్ కార్యాలయానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చింది. పేద, సాధారణ ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని, తక్షణ స్పందన ఇవ్వడం ద్వారా ఆయన ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్నారు.

**ప్రజలకు న్యాయం-ఎక్కడా రాజీ లేని పోరాటం...**

కులశేఖర్ న్యాయం విషయంలో ఎప్పుడూ రాజీ పడరు. ఏదైనా రాజకీయ ఒత్తిడి, బాహ్య ప్రభావం వచ్చినా, ప్రజల హక్కుల విషయంలో ఆయన ధృఢంగా నిలబడతారు. భూమి హక్కులు, పాస్‌బుక్ సమస్యలు, ఎన్ఆర్ఐ దరఖాస్తులు వంటి సున్నితమైన కేసుల విషయంలో కూడా ఆయన తీసుకునే నిర్ణయాలు న్యాయబద్ధతతో, పారదర్శకతతో ఉంటాయి.ప్రజలు విశ్వసించి మన దగ్గరికి వస్తున్నారు అంటే, మనం ఆ విశ్వాసాన్ని నిలబెట్టాలి అనే ఆయన నినాదం, చిత్తూరు ప్రజల్లో కొత్త ఆత్మవిశ్వాసాన్ని నింపుతోంది.

**ప్రజా దినోత్సవం – ప్రత్యక్ష వినికిడి...**

ప్రతీ వారం నిర్వహించే "ప్రజా దినోత్సవం" రోజున, తహసిల్దార్ స్వయంగా ప్రజల వినతులను స్వీకరిస్తారు. ఆయన ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరినీ ఓపికగా విని, ఫైల్‌ను వెంటనే సంబంధిత శాఖకు పంపే విధానాన్ని అలవాటు చేసుకున్నారు. వృద్ధురాలు పింఛన్ కోసం ఏడుస్తూ వచ్చినప్పుడు,వారి ఫైల్‌ను అదే రోజున ఆమోదించి సహాయం అందించిన ఘటనకు ప్రజలు చప్పట్లు కొట్టారు.ఇలా ప్రతి రోజు ఆయన ఆఫీసు ఒక న్యాయసేవా కేంద్రంగా మారింది. ప్రజలు "మా పని జరిగిందంటే, కులశేఖర్ వల్లే" అని గర్వంగా చెబుతున్నారు.

**సాంకేతికతతో పారదర్శకత....**

తహసిల్దార్ కార్యాలయంలోని అన్ని రికార్డులు డిజిటల్‌గా భద్రపరిచి, ఎవరైనా తన ఫైల్ స్థితి ఆన్‌లైన్‌లో తెలుసుకునేలా సదుపాయం కల్పించారు. పిజిఅర్ఎస్, మీ సేవ పోర్టల్, ఇ-ఆఫీస్ వ్యవస్థల సమన్వయంతో ఫైళ్ల కదలికకు సమయపరిమితి నిర్ణయించి, ప్రతి అధికారి పనితీరును పర్యవేక్షిస్తున్నారు.



**ప్రజల్లో విశ్వాసం పెరిగింది....**

మునుపు అధికారిని కలవడానికి వారాల తరబడి ఎదురుచూసే ప్రజలు, ఇప్పుడు రెండు రోజుల్లోనే ఫలితాన్ని పొందుతున్నారు. ప్రజలు చెబుతున్నారు.ఇప్పుడు ప్రభుత్వ కార్యాలయాలు నిజంగా స్పందిస్తున్నాయి. చిత్తూరు తహసిల్దార్ వినగానే పరిష్కారం చూపిస్తున్నారు.ఈ మాటలే ఆయన సేవలకు అద్దం పడుతున్నాయి.

**అధికారికతతో పాటు మానవత్వం...**

కులశేఖర్ పనితీరులో మానవత్వం కనిపిస్తుంది. ఆయన కఠిన నిర్ణయాలు తీసుకున్నప్పటికీ, అందులో ప్రజల ప్రయోజనం దాగి ఉంటుంది. బలహీన వర్గాలు, వృద్ధులు, మహిళలు, రైతులు – ఎవరి వినతినీ ఆయన నిర్లక్ష్యం చేయరు. న్యాయం ఆలస్యం కాకుండా చూడడం ఆయన ప్రధాన లక్ష్యం.ప్రజల సమస్యలకు తక్షణ స్పందన, పారదర్శక పరిపాలన, న్యాయానికి కట్టుబడి ఉండే తహసిల్దార్ – ఇవన్నీ కలసి చిత్తూరు పరిపాలనకు కొత్త రూపం ఇచ్చాయి. కులశేఖర్ కృషి వల్ల ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం మరింత పెరిగింది. ప్రజలే కేంద్రం అన్న దృక్పథంతో ఆయన చేస్తున్న సేవ, నిజంగా ప్రజాస్వామ్య పరిపాలనకు ప్రేరణగా నిలుస్తోంది.ప్రజల న్యాయం కోసం ఎక్కడా రాజీ లేని పోరాటం కొనసాగుతుంది.ఇదే చిత్తూరు తహసిల్దార్ కులశేఖర్ సేవా తత్త్వం.

## ఓట్ చోర్ గద్దె చోడ్ పై సంతకాలు సేకరిస్తున్నాం



**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** గత సార్వత్రిక ఎన్నికల్లో పలు రాష్ట్రాల్లో చోటుచేసుకున్న ఓట్ల గల్లంతు, ఈవీఎంల టాంపరింగ్ కు వ్యతిరేకంగా తమ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తున్నట్లు ఏఐసీసీ కార్యదర్శి గణేష్ కుమార్ యాదవ్ వెల్లడించారు. శనివారం స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు లాడ్జిలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓట్ల గల్లంతు, ఈవీఎంల ట్యాంపరింగ్ పై దేశ దేశవ్యాప్తంగా ఐదు కోట్ల మంది ఓటర్ల నుంచి సంతకాలను సేకరించన్నట్లు వెల్లడించారు. చిత్తూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పోటుగారి భాస్కర్ మాట్లాడుతూ తమ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఓట్ల చోర్ పై లక్ష సంతకాల సేకరణను లక్ష్యంగా పెట్టుకున్నట్లు, అందులో భాగంగా ఇప్పటికే 50 శాతం పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో చిత్తూరు జిల్లా పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి పార్టీ ఇన్చార్జులు, మండల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి జన్మదిన వేడుకలు



బుచ్చినాయుడు కండ్రిగ మేజర్ న్యూస్:బి. ఎన్ కండ్రిగ మండల అధ్యక్షుడు కె. మణి నాయుడు ఆధర్వం లో ముఖ్య అధిదులుగా సత్యవేడు ఇంచార్జ్ నూకతోట రాజేష్ మరియు వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి భేరేంద్ర రాజు భాను రెడ్డి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి జన్మదినాన్ని బి ఎన్ కండ్రిగ మండలంలో వైఎస్ఆర్సీపి నేతల ప్రజాప్రతినిధులు, యువత, కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా కేక్ కట్ చేసి, బాణాసంచా నడుమ వేడుకలను ప్రారంభించారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.సమిష్టిగా జరిపిన ఈ వేడుకలో యువత ఉత్సాహంగా పాల్గొని పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ నాయకులు అభినందనలు చెప్పారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర sc సెల్ ప్రధాన కార్యదర్శి ఉగ్గుముడిగురునాధం,రాష్ట్ర గ్రీవిన్స్ కార్యదర్శి సాయి నాయుడు, ఉమ్మడి చిత్తూరు జిల్లా సోషల్ మీడియా కో కాన్వీనర్ వేలూరు రాకేష్, ఉమ్మడి చిత్తూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు బొర్రా మాధవి జిల్లా క్రియశీలక అనుబంధ విభాగల నాయకులు వైస్ ఎంపీపీ బాబు రెడ్డి, అజయ్ రెడ్డి జయ చంద్ర నాయుడు వెంకటేశ్వర్లు , నాగూర్,మాజీ, సర్పంచ్ గురవయ్య, ఎక్స ఎంపీపీ నియోజగవర్గం మహిళా అధ్యక్షురాలు మాణిక్యాల వెంకటమ్మ ,ప్రెసిడెంట్ వెట్టి ప్రసాద్, అమరలింగయ్య,ఉప అధ్యక్షుడు ప్రసాద్ పాల్ , కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైయస్సార్ పార్టీ యువజన అధ్యక్షులు ఏం మునికృష్ణారెడ్డిని సన్మానించిన మాజీ బోర్డు సభ్యులు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** వైఎస్ఆర్సిపి పట్టణ విభాగం యువజన అధ్యక్షులు మల్లెంబాకం మునికృష్ణారెడ్డిని శ్రీకాళహస్తి దేవస్థానం మాజీ పాలకమండలి సభ్యులు ప్రకాశం పంతులు తన అనుచరులతో శనివారం దుస్సాల్వా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా మల్లెంబాకం మునికృష్ణారెడ్డి మాట్లాడుతూ యువత అంతా కలిసికట్టుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపులో కీలక పాత్ర పోషించాలని మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి అన్న గెలుపులో మనమందరం భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు నాకు ఈ అవకాశం కల్పించిన శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, మాజీ ఆలయ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులుకి నన్ను ఇంతగా ఆదరిస్తున్న పార్టీలకు అతీతంగా ఫోన్ ల ద్వారా శుభాకాంక్షలు తెలియజేసి వారి అమూల్యమైన సలహాలను అందిస్తూ ప్రేమానురాగాలు చూపిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో మహేష్, వెంకటరమణ, మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఎయిర్ కార్గో ఫోరం ఇండియా ఏపీ చాప్టర్ చైర్మన్‌గా సాంబశివరావు

**తిరుపతి సిటీ, మేజర్ న్యూస్:** ఎయిర్ కార్గో ఫోరం ఇండియా ఏపీ చాప్టర్ చైర్మన్ గా డాక్టర్ గడగొట్టు సాంబశివరావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కెవి.చౌదరి ఆయనకు అభినందనలు తెలిపారు.గతంలో డాక్టర్ గడగోట్టు సాంబశివరావు ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ గా వ్యవహరించారు. ఈ చాప్టర్ ప్రధాన కార్యాలయం విశాఖపట్నంలో ఉంటుంది.ఏసిఎఫ్ఐ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం టెర్మినల్%-%2 అరైవల్,ఐజిఐ ఎయిర్ పోర్ట్, న్యూ ఢిల్లీ 110037 వద్ద ఉంది.ప్రస్తుతం ఏపీలో



విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి ఈ నాలుగు అంతర్జాతీయ విమానాశ్రయాలు ఉన్నాయి. ఇవి రాష్ట్రంలో ఎగుమతి, దిగుమతి కార్గో కార్యకలాపాలకు అపారమైన అవకాశాలను కల్పిస్తున్నాయి. ఫార్మా ఉత్పత్తులు, సముద్ర ఉత్పత్తులు (రొయ్యలు, చేపలు), పువ్వులు, మొక్కలు, పరిశ్రమల, నౌకా స్పేర్స్ వంటి వస్తువుల ఎగుమతికి, అలాగే బంగారం,వెండి,వజ్రాలు వంటి వస్తువుల దిగుమతికి విస్తృత అవకాశాలు ఉన్నాయి.వీటి ద్వారా రాష్ట్ర ఆర్థిక కార్యకలాపాలు పెరగడంతో పాటు స్థానిక యువతకు, ముఖ్యంగా మహిళలకు,లాజిస్టిక్స్ రంగంలో ఉపాధి అవకాశాలు ఏర్పడతాయి.ప్రస్తుతం విశాఖపట్నం ఫార్మా సెజ్, విసెజ్, ఏపీ సెజ్ ప్రాంతాల్లో ఉత్పత్తి అవుతున్న ఔషధ ఉత్పత్తులు ప్రధానంగా హైదరాబాద్, బెంగళూరు, చెన్నై విమానాశ్రయాల ద్వారా ఎగుమతి అవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఎయిర్ కార్గో కనెక్టివిటీ మెరుగుపడితే,ఇది పరిశ్రమలు,ఎంఎస్ఎంఈలు,మహిళా వ్యాపారులు, స్టార్టప్‌లకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ముఖ్యంగా విజయనగరం, శ్రీకాకుళం,విశాఖపట్నం జిల్లాలకు. రాష్ట్రంలో సమగ్ర ఎయిర్ కార్గో ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేసేందుకు ఏసిఎఫ్ఐ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు,పౌర విమానయాన మంత్రిత్వ శాఖ,ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, జిఎంఆర్,కస్టమ్స్, జిఎస్టి,ఎయిర్ కార్గో క్యారియర్లు, ఇతర భాగస్వాములతో సమన్వయం చేస్తూ సులభమైన వ్యాపార వాతావరణం ( ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) కోసం పనిచేస్తుంది. ఆంధ్రప్రదేశ్ విమానాశ్రయాలను ప్రపంచవ్యాప్తంగా అనుసంధానించడం ఏసిఎఫ్ఐ యొక్క ప్రధాన లక్ష్యం.దీని ద్వారా మామిడి, పండ్లు,కూరగాయల ఎగుమతి పెరిగి, రైతులు వ్యవసాయ రంగానికి లాభం చేకూరుతుంది.

# శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి సారించాం.. హెూం మంత్రి అనిత



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారాన్ని చేపట్టిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పటిష్టమైన శాంతి భద్రతలను పరిరక్షించడంలో దృష్టి సారించడం జరిగిందని రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. శనివారం గంగాధర నెల్లూరు నియోజకవర్గం వెదురుకుప్పం మండలం దేవళంపేటలో జరిగిన బహిరంగ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. దేవళంపేటలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన ఘటన పై వైసిపి పై మండిపడ్డారు. అంబేద్కర్ విగ్రహానికి వైసీపీ పార్టీవారు నిప్పు పెట్టి దానిని కూటమి ప్రభుత్వంపై తోసేయడానికి డ్రామా ఆడారన్నారు. రాష్ట్రంలో గట్టి శాంతిభద్రతలు నడుస్తుండడంతో పోలీసు వ్యవస్థ అన్ని కోణాల్లో క్షుణ్ణంగా పరిశీలించి వైసీపీ నిందితుడిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఇటువంటి దారుణమైన కుట్రలకు వైసీపీ వారు పాల్పడడం సిగ్గుచేటు అన్నారు. మాజీ లిక్కర్ మంత్రి నారాయణస్వామి వయసులో పెద్దవారైనా దిగజారుడు రాజకీయాలు చేయడం మానుకోవాలని ఆమె హితవు పలికారు. అంబేద్కర్ పెట్టిన బిక్షతోనే నారాయణస్వామి మంత్రిగా ఎదిగారని గుర్తు చేసుకోవాలన్నారు. అటువంటి మహనీయుడైన అంబేద్కర్ కు జరిగిన అవమానాన్ని రాజకీయరంగు నారాయణస్వామి అంటగట్టే ప్రయత్నం చేయడం న్యాయమా అని ఆమె నిలదీశారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి వచ్చిన వెంటనే వైసీపీ నేత జగన్మోహన్ రెడ్డి కులాలు, మతాలు మధ్య విధ్వంసాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నాడని ఆమె అన్నారు. వీటన్నిటిని ధైర్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎదుర్కొంటున్నారని ఆమె వివరించారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి దళితులకు తీరని అన్యాయం చేస్తున్నారని పలు ఉదాహరణలతో మండిపడ్డారు. 15 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తాను పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానని ఆమె అన్నారు. తాను దళితరాలు అయినా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పెట్టిన భిక్షతోనే తాను హెూం మంత్రిగా కొనసాగుతున్నట్లు సభకు వివరించారు. రాష్ట్రంలో మత విధ్వంసాలను రెచ్చగొట్టే ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదన్నారు. పోలీసు వ్యవస్థ రాష్ట్రంలో బాగా పనిచేస్తుందని కితాబు పలికారు. చిత్తూరు జిల్లాలో ఇటీవల జరిగిన గ్యాంగ్ రేప్ నిందితులకు ముసుగులు వేయకుండా బహిరంగంగా కోర్టుకు తరలించడం జరిగిందన్నారు. అనంతరం గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ మాట్లాడుతూ దేవలంపేటలో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన వైసీపీ నిందితుడు గోవిందును అరెస్టు చేయడం జరిగిందన్నారు. వైసిపి డ్రామాకు మాజీ లిక్కర్ మంత్రి డైరెక్షన్ వహించడం జరిగిందన్నారు. మాజీ లిక్కర్ మంత్రి నారాయణస్వామి కి పుత్తూరు-చిత్తూరు రోడ్డు తప్ప రాష్ట్రంలో ఎక్కడా తిరిగిన దాఖలాలు లేవని విమర్శించారు. అభివృద్ధిని పూర్తిగా విస్మరింప చేశారని, తాను శాసనసభ్యుడుగా ఎన్నికైన వెంటనే కుప్పం తరహాలో గంగాధర



నెల్లూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. దీనిని జీర్ణించుకోలేని మాజీ లిక్కర్ మంత్రి దళితులను రెచ్చగొట్టే ధోరణికి పూనుకున్నారని ఆయన అన్నారు. అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే సహించేది లేదన్నారు. దేవళంపేటలో జరిగిన ఘటనపై తాను హెూం మంత్రి దృష్టికి తీసుకొని వచ్చిన వెంటనే స్పందించారని ఎమ్మెల్యే అన్నారు. చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గు మళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాలను కూల్చడం, కాల్చడం నేరమన్నారు. అనంతరం మడకశిర శాసనసభ్యులు బాబు మాట్లాడుతూ రాష్ట్రం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సుభిక్షంగా ఉందని, దీనిని జీర్ణించుకోలేని వైయస్ జగన్మోహన్ రెడ్డి కుట్రలు కుతంత్రాలకు పాల్పడుతున్నారని ఘాటుగా విమర్శించారు. అనంతరం పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాలను కాల్చడం దళితుల మనోభావాలను దెబ్బతీయటమేనని ఆయన అన్నారు. కార్యక్రమంలో చిత్తూరు ఎస్పీ, డీఎస్పీ, సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, జిల్లా పార్టీ అధ్యక్షులు సిఆర్ రాజన్, క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ మురళి ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు లోకనాథ్ రెడ్డి, జయశంకర్ నాయుడు, స్వామి దాసు, రుద్రయ్య నాయుడు, చంగల్రాయ్ యాదవ్, దేవళం పేట సోక్రటీస్ ఇంగ్లీష్ మీడియం కరస్పాండెంట్ గుణశేఖర్, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దశరథ వాసు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఎన్‌కండ్రిగలో వైస్సార్సీపీ ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ

**బుచ్చినాయుడు కండ్రిగ మేజర్ న్యూస్:** బిన్‌కండ్రిగ మండల కేంద్రంలో వైస్సార్సీపీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోటి సంతకాల ప్రజా ఉద్యమంకు సంబంధించిన పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల సత్యవేడు ఇంచార్జ్ నూకతోటి రాజేష్, వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి భీరేంద్ర రాజు, అధ్యక్షుడు మణి నాయుడు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూకతోటి రాజేష్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన కోటి సంతకాల ఉద్యమం ద్వారా ప్రజల గళాన్ని ముఖ్యమంత్రికి చేరవేసే లక్ష్యం మనది. ఈ ఉద్యమం ప్రతి గ్రామం, ప్రతి చెరుకు వరకు చేరేలా పార్టీ శ్రేణులు కృషి చేస్తున్నాయి. అని చెప్పారు. అధ్యక్షుడు మణి నాయుడు మాట్లాడుతూ పార్టీ చేస్తున్న అభివృద్ధి ప్రజల ఆశలు నెరవేర్చేలా ఉంది. ఈ ఉద్యమం ద్వారా మన ఐక్యత,



మన ధైర్యం, మన బాధ్యతలను మనం నిరూపించాలి. ప్రజల ఏకతా శక్తి ఎంత గొప్పదో ఈ కోటి సంతకాలు చెప్పబోతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర సెల్ ప్రధాన కార్యదర్శి ఉగ్గుముడి గురునాధం, రాష్ట్ర గ్రీవిన్స్ కార్యదర్శి సాయి నాయుడు, ఉమ్మడి చిత్తూరు జిల్లా సోషల్ మీడియా కో కాన్వీనర్ వేలూరు రాకేష్, ఉమ్మడి చిత్తూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు బొర్రా మాధవి జిల్లా క్రియశీలక అనుబంధ విభాగల నాయకులు వైస్ ఎంపీపీ బాబు రెడ్డి, అజయ్ రెడ్డి జయ చంద్ర నాయుడు పార్టీ యువనేతలు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు. అంతరాలుగా నినాదాలు చేస్తూ, కోటి సంతకాల ఉద్యమ విజయానికి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రధానిచే శ్రీజ డైరీకి వర్చువల్ శంకు స్థాపన

## 219 కోట్ల వ్యయంతో సమగ్ర డైరీ, పశు మేత తయారీ యూనిట్‌కి భూమి పూజ

**కుప్పం,మేజర్ న్యూస్:** భారత ప్రధాని నరేంద్ర మోడీ చే 219 కోట్ల వ్యయంతో సమగ్ర డైరీ,పశు మేత తయారీ యూనిట్ శ్రీజ డైరీ కి వర్చువల్ శంకు స్థాపన చేశారు. దేశంలో పాల ఉత్పత్తి రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం పలు రాష్ట్రాలలో కొత్త డైరీ ప్రాజెక్టుల ప్రారంభం మరియు భూమి పూజ కార్యక్రమాలను ఆన్‌లైన్ ద్వారా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలు రాష్ట్రాలతో పాటు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రాతినిత్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో శ్రీజా మహిళా పాల ఉత్పత్తిదారుల సంస్థ 219 కోట్ల వ్యయంతో సమగ్ర డైరీ మరియు పశు మేత తయారీ యూనిట్ భూమి పూజ నిర్వహించబడింది. కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ కడ కార్యాలయంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం , కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ , పికేఎం ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు , రెస్కో చైర్మన్ వి.జి ప్రతాప్ , ఎన్డీఏ కూటమి నేతలు, కడ అడ్వైజరి మెంబర్లు రాజ్ కుమార్,మరియు అధికారులు, రైతులు మరియు మహిళలతో ఈ కార్యక్రమంలో కలిసి పాల్గొన్నాను. ఈ ప్రాజెక్టులు జాతీయ పాలు అభివృద్ధి కార్యక్రమం (నేషనల్ ప్రోగ్రాం ఫర్ డైరీ డెవలప్మెంట్) కింద అమలు చేయబడుతున్నాయి. వీటి ద్వారా రైతుల ఆదాయం పెరగడమే కాకుండా గ్రామీణ పాల ఉత్పత్తి వ్యవస్థలకు ఆధునిక సాంకేతిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి.







## ఘనంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుట్టినరోజు వేడుకలు

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం పట్టణంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కుప్పం పట్టణంలోని ఎమ్మెల్సీ భరత్ క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులందరూ సమావేశమై కేక్ కట్ చేసి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ యూత్ జనరల్ సెక్రెటరీ భాగ్యరాజ్, మున్సిపల్ అధ్యక్షులు హాఫీస్, ఉపాధ్యక్షులు కౌన్సిలర్ మునిరాజు, కౌన్సిలర్లు లక్ష్మీపురం మణి, మోహన్ రావు, నాగరాజ్, రాజకుమార్ సర్పంచి రామ్మూర్తి భాస్కర్ నాయకులు కార్యకర్తలు వైఎస్సార్సీపీ నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



**పుంగనూరు మేజర్ న్యూస్:** పట్టణంలోని పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి యూత్ ఆధ్వర్యంలో శనివారం మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డిరామచంద్రరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల గుండెచప్పుడు మా ఆరాధ్య దైవం మా పెద్దాయన మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో ఆనంద్, జయరాం, సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్య ఉందని చెప్పిన వెంటనే పరిష్కారం

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్ప మున్సిపల్ పరిధిలోని 19వార్డ్ నుండి 22 వార్డ్ కు వెళ్ళు లింకు రోడ్డు వర్షాలు కారణంగా డామేజ్ కావడంతో నారాయణ స్కూల్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పిల్లలకు ఇబ్బంది కావడంతో వారి పిల్లల తల్లిదండ్రులు కౌన్సిలర్ జిమ్ దాము దగ్గరికి దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్ళి .. జెసిపి సహాయంతో తాత్కాలిక మరమ్మత్తులు చేపించారు. సమస్య తెలిపిన వెంటనే పరిష్కారం చేసిన కౌన్సిలర్ దాము పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



## గ్రామాల్లో జీఎస్టీ అవగాహన గ్రామ సభలు

**తవణంపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని పలు గ్రామాల్లో జీఎస్టీపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్రామ సభలు నిర్వహించారు. క్లస్టర్ ఇన్‌చార్జి ఏ.గొల్లపల్లి ప్రవీణ్ సమన్వయంలో, టిడిపి మండల అధ్యక్షులు వెంకటచౌదరి ఆధ్వర్యంలో రామనాథపురం గ్రామంలోని సుధాకర్ నాయుడు నివాసంలో ఈ గ్రామసభ జరిగింది. మాధవరం, ఎం.బోయపల్లి, మల్లకుంట, కృష్ణాపురం (బూత్ నంబర్లు 86, 87, 88, 89) గ్రామాలకు చెందిన పెద్దలు, గ్రామ కమిటీ అధ్యక్షులు-ఉపాధ్యక్షులు, యూనిట్ కన్వీనర్లు, కొ-కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు, కొ-కన్వీనర్లు పాల్గొన్నారు. సభలో గ్రామస్థాయి సమస్యలపై విస్తృతంగా చర్చ జరగడంతో పాటు, జీఎస్టీ పద్ధతులపై ప్రజలకు అవగాహన కల్పించేలా కార్యకర్తలకు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు గాలి దిలీప్ కుమార్, మండల జనరల్ సెక్రటరీ గాంధీ, క్లస్టర్ కొ-కన్వీనర్ కంప్యూటర్ శివ పాల్గొన్నారు.



## టీడీపీ సీనియర్ నేత గోవిందస్వామి మృతి

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం కొత్తపేటకు చెందిన టీడీపీ సీనియర్ నేత గోవిందస్వామి మృతి





చెందారు. పార్టీ ఆవిర్భావం నుంచి ఎంతగానో పనిచేసిన గోవిందస్వామి మృతి అత్యంత బాధాకరమని ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన తన బాల్యమిత్రుడని, ఇక లేడనే విషయం తీవ్రంగా కలచివేస్తోందని వాపోయాడు. గోవిందస్వామి కుటుంబానికి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## కార్ ఢీ కొని పాదచారుడికి గాయాలు

**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** నాయుడుపేట పూతలపట్టు 71వ జాతీయ రహదారి అక్కగారిపేట వద్ద రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న ఒవ్యక్తిని నాయుడుపేట నుండి శ్రీకాళహస్తి వైపు వెళ్తున్న కార్ వేగంగా వచ్చి అటుగా రోడ్డు పై వెళ్తున్న వ్యక్తిని ఢీ కొట్టి పరారైంది. వెంటనే ఆ పాదాచరుడు వెనుకాల వస్తున్న బైకుపై పడడంతో పాదాచరుడితో పాటు ద్విచక్ర వాహనదారుడికి గాయాలయ్యాయి. స్థానికుల సహాయంతో సమాచారం అందుకున్న హైవే



అంబులెన్సు గాయపడిన వారిని చికిత్స నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## ఎమ్మెల్యేను కలసిన ఆర్టీసీ డిఎం అల్తాఫ్

**పలమనేరు మేజర్‌న్యూస్:** పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డిని పలమనేరు ఆర్టీసీ డిపో మేనేజర్ అల్తాఫ్ భాషా శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. చిత్తూరు 2 డిపో నుంచి పలమనేరుకు బదిలీపై వచ్చిన ఆయన స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పుష్ప గుచ్ఛం అందించి సన్మానించారు. డిపోకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే ఆయనకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.



## వేణుగోపాల్ స్వామి ఆలయాన్ని దర్శించుకున్న హైకోర్టు జడ్జి

**కార్వేటి నగరం (మేజర్‌న్యూస్):** కార్వేటినగరంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి ఆలయాన్ని హైకోర్టుజడ్జి కృష్ణమోహన్ శనివారం రాత్రి దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు మంగళ వాయిద్యాలు మధ్య స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్న అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. వీరి వెంట చిత్తూరు జడ్జి అరుణ సారిక, పుత్తూరు జడ్జిలు రాఘవేంద్ర జానకి రమ్యసాయి బార్ అసోసియేషన్ సభ్యులు సిఐలు హను మంతప్ప శిరీష దేవి ఎస్సై రమేష్ నాయక్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు అనంతరం స్వామి వారి పుష్కరిణి సందర్శించారు.



## ఘనంగా పెదిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు





**వి.కోట, మేజర్‌న్యూస్:** పట్టణంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి పి.యన్ నాగరాజు ఆధ్వర్యంలో మాజీ మంత్రి ప్రస్తుత పుంగనూరు శాసన సభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదినం వేడుకలు పి.యన్‌కె నగర్లో పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. టపాకాయలు పేల్చి, భారీ కేకు కట్ చేసి,అన్నదాన కార్యక్రమం నిర్వహించి పెద్దిరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి పి.యన్.నాగరాజు మాట్లాడుతూ వి.కోట మండలానికి నిధులు వరద పారించిన ఘనత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి దక్కుతుందని కొనియాడారు. అదేవిధంగా వి.కోట మండలంలో అనేక అభివృద్ధి పనులు నోచుకోవడానికి ఎంతో కృషి చేశారని కొనియా డారు.అనంతరం అధికారం లేదని ఎవరు భయపడవలసిన పనిలేదని ఎవరికి ఏ ఆపద వచ్చినా జిల్లాలో పెద్దదిక్కైనా పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి ఉన్నారని అదేవిధంగా మా పెద్దాయన పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డికి రాష్ట్రవ్యాప్తంగా నలమూలల ప్రాణమిచ్చే సైన్యం ఉందని ఆయన ఈ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి తర్వాత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని అందరూ కొనియాడతారని కార్యకర్తలకు ఏ సమస్య వచ్చిన నేను అండుగా ఉంటానని చెన్నుతుండగా ఉంటారని తెలియజేశారు. అదేవిధంగా వి.కోట మండలంలో ఎల్లవేళలా మీకు అందుబాటులో మేము ఉంటానని ఎవరికి ఎటువంటి ఆపద వచ్చినా ముందుండి నాయొక్క సహాయ సహకారాలు ఉంటాయని ఎవరు భయపడాల్సిన పనిలేదని కార్యకర్తలకి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో వి.కోట మండల యూత్ ప్రెసిడెంట్ పవన్ కుమార్ గౌడ,పార్టీ నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రుయా ఆసుపత్రిలో తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి సిఐటియు డిమాండ్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రుయా ఆసుపత్రిలో దాదాపు 20 ఏళ్ల పైబడి నుండి పనిచేస్తున్నటువంటి కార్మికులను కొత్తగా కాంట్రాక్ట్ తీసుకున్నటువంటి పద్మావతి కంపెనీ కాంట్రాక్టర్ భాస్కర్ నాయుడు టెండర్ తీసుకుని కేవలం వారం రోజులు మాత్రమే అయినది. ఎన్నో ఏళ్ల నుండి పని చేస్తున్నటువంటి కార్మికులను హఠాత్తుగా మీకు 50 సంవత్సరాలు పైబడింది మీరు రేపటి నుంచి పనిలోకి రాకూడదని కార్మికులను అర్ధాంతరంగా పనిలో నుంచి నిలిపివేశారు. దీనికి నిరసనగా కార్మికులు రుయా ఆసుపత్రి ప్రాంగణంలో శనివారం ఉదయం సిఐటియు ఆధ్వర్యంలో రిలే నిరసన దీక్షలు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రుయాఆసుపత్రి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కే.వేణుగోపాల్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి సుబ్రమణ్యం, సిఐటియు నగర అధ్యక్ష కార్యదర్శులు పి.బుజ్జి, ఎం.మాధవ్ ఈ కార్యక్రమంలో ప్రసంగించారు. వారు మాట్లాడుతూ రుయా ఆసుపత్రి రాయలసీమ జిల్లాలోనే తల మాణికం మని అతిపెద్ద ఆసుపత్రి 1260 బెడ్ల సామర్థ్యం గల ఆసుపత్రి 1260 బెడ్లకు దాదాపు 600 మంది పైచిలుకు కార్మికులు అవసరం ఉంటే కేవలం రెండు మూడు వందల మంది కూడా పనిచేసే పరిస్థితులు ఈ ఆస్పత్రిలో లేదు. సమస్యల వలయంలో రుయా ఆసుపత్రి ఉన్నది. సమస్యలు పరిష్కరించాల్సింది పోయి మరికొన్ని సమస్యలు పెంచే విధంగా అక్కడ పరిస్థితులు పరిణామాలు జరుగుతున్నాయన్నారు. గత 20 ఏళ్ల నుండి పనిచేస్తున్నటువంటి కార్మికులను అనుభవం కలిగి ఉన్న కార్మికులను పనులు చేయకపోతే పనులలో ఏమైనా



లోపాలు ఉంటే సరిదిద్దుకోమని చెప్పాలి పనిచేయడం లేదంటే తొలగించాలి తప్ప బాగా పనిచేస్తున్నటువంటి కార్మికులను కరోనా సమయంలో ఒక్కొక్క కార్మికుడు కార్మికురాలు 10 వార్డులు 12 వార్డులు శ్రమించి పనిచేసిన అనుభవం కలిగినటువంటి కార్మికులను అర్ధాంతరంగా తొలగించడం చట్ట విరుద్ధం అన్యాయం అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలు ఉంటే ఈ రాష్ట్రంలో కాంట్రాక్ట్ కార్మికుల వయసు 50 సంవత్సరాలు దాటితే పని చేయకూడదని ఏ చట్టంలో ఉందని, ఆ రకంగా ఏ ప్రభుత్వము తీర్మానం చేయలేదని ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న భాస్కర్ నాయుడు తీరు సరైన విధానం కాదని తన వైఖరి మార్చుకొని తొలగించిన 50 మంది కార్మికులను తక్షణం విధుల్లోకి తీసుకొని యధాతథంగా పనుల్లో కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వి ప్రభాకర్, లక్ష్మమ్మ, బి రాణి, వై లక్ష్మమ్మ, ఎస్ బిబి, పి సుబ్రహ్మణ్యం, పి రామ్మూర్తి, కే సుబ్రహ్మణ్యం, పి లక్ష్మీదేవి, కే లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో రౌడీయిజం చేసిన పేర్ని నానిపై కేసు నమోదు చేయాలి

**పేర్ని నాని బహిరంగ క్షమాపణలు చెప్పాలి**

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం డిమాండ్**



**తిరుపతి, మేజర్‌న్యూస్:** అధికారంలో ఉన్నప్పుడు రాజ్యాంగాన్ని, చట్టాన్ని ధిక్కరించి దుర్మార్గంగా వ్యవహరించడమే కాకుండా అధికారంలో లేకపోయినా అవే దౌర్జన్యాలకు పాల్పడుతూ పోలీస్ స్టేషన్లో సీఐపై దూషణలకు, బెదిరింపులకు, దౌర్జన్యానికి పాల్పడ్డ వైసిపి మాజీ మంత్రి పేర్ని నానిని తక్షణం కేసు నమోదు చేయాలి చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం డిమాండ్ చేశారు. తప్పు చేసిన వైసీపీ కార్యకర్తను విచారిస్తున్న సిఐను పోలీస్ స్టేషన్లోనే బరితెగించి వార్నింగ్‌లు ఇవ్వడం నాని రౌడీయిజానికి ఎక్కువ ప్రజాసేవకు తక్కువ అనే విషయం స్పష్టంగా అర్థమవుతుందన్నారు. వైసీపీ అధినాయకుడు జగన్మోహన్ రెడ్డి నుంచి ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు, మంత్రులు సైతం పోలీసులకు బహిరంగంగా హెచ్చరికలు చేస్తుండటం గమనిస్తే అధికారంలో ఉన్నప్పుడు తాము చేసిన తప్పుల నుంచి బయటపడేందుకు పోలీసులకు పరోక్షంగా హెచ్చరికలు జారీ చేస్తున్న విషయం అవగతం అవుతుందన్నారు. పేర్ని నాని చేసిన తప్పును ఒప్పుకోకుండా తాను చేసిందే కరెక్ట్ అన్నట్లుగా చెప్పడం, మంత్రి కొల్లు రవీంద్రపై దూషణలకు దిగడం దారుణం అన్నారు. ఇలాంటి వారు ప్రజాప్రతినిధులుగా ఉండటానికి అనర్హులని గుర్తించి ప్రజలు ఆయనను పక్కన పెట్టారని తెలిపారు. చట్టాన్ని పరిరక్షించే పోలీసులను విధి నిర్వహణలో ఉన్న సమయంలో బెదిరించడం, తప్పు చేసిన వారిని కాపాడుకోవడానికి పోలీస్ స్టేషన్ లోనే జులుం ప్రదర్శించడం ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదమని గుర్తించాలన్నారు. తక్షణం పేర్ని నానీపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాల్సిన అవసరం ఉందని రుద్రకోటి సదాశివం అభిప్రాయపడ్డారు. లేని పక్షంలో ఇలాంటి ఘటనలు పునరావృతం అయ్యే అవకాశం ఉందని పోలీసులు తమ విధులను పోలీస్ స్టేషన్ లో కూడా సక్రమంగా నిర్వహించలేని పరిస్థితి వస్తుందని ఆయన తెలిపారు. పేర్ని నానితో పాటు స్టేషన్లోకి ప్రవేశించిన వారందరిపై కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

### చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు

# పాల్పడితే ఉపేక్షించేది లేదు

**నేర ప్రవృత్తిని విడనాడాలి సత్ప్రవర్తన తో మెలగాలి**

**రౌడీ షీటర్లు భూ దందాలు, సెటిల్మెంట్లు, గొడవలకు దిగితే కఠిన చర్యలు తప్పవు**

## పలమనేరు సిఐ మురళీ మోహన్ హెచ్చరిక



**పలమనేరు మేజర్ న్యూస్**
చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించడం లేదని, రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని,ఎలాంటి గొడవలకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు భూదందాలకు పాల్పడకూడదని, గంజాయి నేరస్తులను,గంజాయికి బానిసైన వారు సేవించరాదని, అలాగే విక్రయించకూడదని పలమనేరు సిఐ మురళీమోహన్ హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రౌడీ షీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలని, ఎలాంటి గొడవలకు, భూదందాలకు, పాల్పడకూడదని, ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం, దౌర్జన్యాలకు, అసాంఘిక చర్యలకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు, పాల్పడకూడదని,గ్రామీణ ప్రాంతాలలో విద్వేషాలు సృష్టించకుండా ఉండాలని, అన్ని వివాదాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. రౌడీ షీటర్లు బ్యాచ్ లను టీములను నిర్వహించినా కఠిన చర్యలు తప్పవని, అలా కాకుండా గొడవలు సృష్టించి ప్రజలను భయాందోళనకు గురిచేస్తే పిడి యాక్ట్ లు కేసులు నమోదు చేయడం జరుగుతుందని వారు రౌడీ షీటర్లను హెచ్చరించారు. అంతేకాకుండా కాలేజ్ ల వద్ద అమ్మాయిలపై రాగింగ్ చేసినా, వారిని హింసించినా, అలాంటి వారిపై ఏమాత్రం జాలి చూపించకుండా వెంటనే శిక్షించడానికి చర్యలు తీసుకుంటామని, ప్రతి ఒక కాలేజ్ వద్ద మా పోలీసులతో నిఘా ఉంచుతామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఎవరైనా రౌడీషీటర్లు, భూ దందాలకు, అసాంఘిక చర్యలకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే వారిపై కఠిన చర్యలు(జిల్లా బహిష్కరణ చేసే దానికి అవకాశాలు ఉన్నాయని) తీసుకుంటామని పలమనేరు సిఐ మురళీ మోహన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# దాతలు సహాయం అందించండి



**కుప్పం,మేజర్ న్యూస్**
కుప్పం శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ దేవస్థానం నందు అమ్మవారికి వెండితో సుమారు 27 కేజీలు, 4 అడుగుల వెడల్పుతో 9 తలల నాగ పడగలు చేయించాలని దైవ సంకల్పం అయినదని శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ దేవస్థానం బోర్డు సభ్యులు తెలిపారు.తమ వంతు భాగంగా తమ వద్ద ఉన్న 458 గ్రాముల పాత వెండిని అమ్మవారికి సమర్పించానని ట్రస్ట్ బోర్డ్ సభ్యులు తెలిపారు. కుప్పం పట్టణంలోని ప్రజలు, నాగ దోషమున్న భక్తాదులు, ప్రజలు తమ వద్ద ఉన్న పాత వెండిని దేవస్థానం నందు సమర్పించి రసీదు పొంది, అమ్మవారి కృపాకటాక్షమునకు పాత్రులు కావాలనని కోరి శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ దేవస్థానం చైర్మన్ బిఎంకె రవిచంద్రబాబు మరియు ట్రస్ట్ బోర్డు సభ్యులు నరేష్ లు తెలిపారు.

## ఘనంగా ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాల విజయోస్తవ వేడుకలు

**రొంపిచెర్ల-మేజర్ న్యూస్:** రొంపిచెర్ల కట్ట క్రింద శివలం దగ్గర ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా విజయొస్తావ కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పుంగనూరు నుంచి సంగ ప్రతినిధి కుమార్, రొంపిచెర్ల మండల సంగ్ ప్రతినిధి నర్రా హేమంత్ కుమార్, శేషాద్రి నాయుడు వీరు మాట్లాడుతూ 1925లో ఆర్ఎస్ఎస్ ఏర్పాటు చేశారన్నారు. స్వతంత్ర పోరాటంలో సైతం పోరాడారని అన్నారు. ప్రతి ఒక్కరూ దేశం కోసం, ధర్మం కోసం ఆర్ఎస్ఎస్ లో చేరాలన్నారు. అదేవిధంగా 50 మంది సంగ్ సభ్యులతో విజయోత్వం లో భాగంగా ధ్వజం కాయక్రమము ,ఆంజనేయ స్వామి పూజ అన్న ప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది ,ఈ క్రయక్రమానికి ముఖ్య అతిధిదిగా రెడ్డప్ప గారు %=ూా% వక్త గా మరియు రెడ్డి షేకర్ గారు విశ్రాంత ఐబి ఆఫీసర్ హాజరు అయ్యారు.







# కురప్పల్లి వంతెనకు మరమ్మతులు చేపట్టండి

## ఎమ్మెల్యేకు పంచాయతీవాసుల వినతి

**పలమనేరు, మేజర్న్యూస్:** పలమనేరు మండలం మొరం పంచాయతీ పరిధిలోని కురప్పల్లి వంతెన ప్రస్తుత వర్షాలకు దెబ్బతిని ప్రమాద కరంగా మారడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉందని వెంటనే మరమ్మతు పనులు చేయించాలని పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డికి పంచాయతీ వాసులు శనివారం వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వెంకటముని రెడ్డి, చంద్రశేఖర్, విశ్వనాథ రెడ్డి,పూర్ణ చంద్ర, అమరనాథ, కవీంద్ర నాయుడు, జగదీష్, జయప్ప,వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.